ఉపాది హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు, నీరుగార్చేందుకు కుట్ర లో భాగంగా వేసవి కాలంలో ఉపాధి కూలీలకు అందించే అదనపు బత్యాలను పూర్తిగా నిలిపివేసిందని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసిబాదుల్లా ఆరోపించారు. ఆదివారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వేసవి కాలంలో అదనపు భత్యం చెల్లిస్తుండగా కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త సాఫ్ట్‌వేర్‌లో అదనపు భత్యం ఆప్షన్ లేకుండా చేసిందని దాంతో కూలీల సంఖ్య మరింత తగ్గే ప్రమాదం ఉందని కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో కూలీల సంఖ్య మరింత తగ్గుతుందన్నారు. దీనిపై పునరాలోచించా లన్నారు. రోజు రోజుకూ ఎండ తీవ్రత 40 నుంచి 43 డిగ్రీలు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పనులకు, నిర్మాణ రంగానికి కూలీలు రావడానికి కష్టంగా మారిందని పని ప్రదేశాల్లో చలివేంద్రాలు, మజ్జిగ సరఫరా చేసి టెంట్లు వేసేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలన్నారు. గతంలో కూలీల పోరాటం ఫలితంగా వేసవి అదనపు భత్యం రాష్ట్ర ప్రభుత్వం మార్చి, ఏప్రిల్, మే నెలల్లో 20 నుండి 30 శాతం వేసవి అదనపు వేతనాన్నిచ్చేదన్నారు. ఇప్పుడవన్నీ రద్దు చేయడం తగదన్నారు. ఉపాధి హామీలో రెండు పూటల పని పద్ధతిని ప్రవేశ పెడుతూ, ఇతర సౌకర్యాలన్నిటినీ కత్తిరిస్తూ మోడీ ప్రభుత్వం సర్క్యులర్ 17000 (32)ను జారీ చేసిందని తెలుగు రాష్ట్రాల్లోని సాఫ్ట్‌వేర్‌ను రద్దు చేసి జాతీయ స్థాయిలో సాఫ్ట్‌వేర్ ను తీసుకురావడంతో తెలుగు రాష్ట్రా ల్లో ఉపాధి కూలీలకు ఇస్తున్న మంచినీళ్ళు, పనిముట్లు, వేసవి అదనపు వేతనం, టెంట్లు, కిట్లు, మేట్లకు ఇచ్చే పారితోషికం వంటి రాయితీలన్నీ ఆగిపోయి నట్లు గుర్తు చేశారు. పని ప్రదేశాల్లో రెండు పూటల ఫోటోలు తీసి పం పాలని అప్పుడు మాత్రమే ఒక రోజు మస్టర్ పడ్తుందని సర్క్యు లర్ నెం. 333 జారీ చేసిందిన్నారు, ఇప్పుడిచ్చే వేతనం రూ. 245కు నామ మాత్రంగా రూ.12 మాత్రమే పెంచి మరో పూట పని చేయాలని సూచించడం తగదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పి.సుబ్బరాయుడు, కే.లింగన్న పాల్గొన్నారు.

3న రాములోరి నూతన విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-లింగాల: లింగాలలో వచ్చే నెల 3వ తేదీన గ్రామంలో పునర్మించిన ఆలయంలో సీతారామ లక్ష్మణ హనుమద్ దేవతా శిఖర కలశధ్వజ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా గణేశ విశ్వక్సేన ప్రార్థన, గంగ, గోపూజ, యాగశాల, జలాధివాసము తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని వారు కోరారు.

బండలాగుడు పోటీలు: లింగాల పంచాయతీ పరిధిలోని నిర్వహించనున్న శ్రీరాములోరి విగ్రహ ప్రతిష్ఠ విగ్రహ మహెూత్సవం సందర్భంగా వచ్చే నెల 3వ తేదీన ఉదయం 8గంటల నుంచి బండలాగుడు పోటీలను ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బహుమతుల వివరాలను వారు వెల్లడించారు. మొదటి బహుమతి రూ.80వేలు, ద్వితీయ రూ.50వేలు, తృతీయ రూ.35వేలు, నాల్గవ బహుమతి రూ.25వేలు, ఐదో బహుమతి రూ.15వేలు, ఆరో బహుమతి రూ.10వేలు చొప్పున నగదు పరస్కారం అందజేస్తామన్నా రు. విజేతల తరహాలో ఈ పోటీలో పాల్గొన్న వృషభరాజముల యజమానులకు ఒక్క జతకు రూ.5వేలు చొప్పున ప్రోత్సహక బహుమ తులను అందజేస్తామని వెల్లడించారు. మరిన్ని వివరాలకు 9908038975 సెల్ నంబర్లను సంప్రదించాల్సిందిగా వారు కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర - కమలాపురం : జడ్పీహెచ్ ఉన్నత పాఠశాల (హైస్కూల్) విద్యను అభ్యసించి వివిధ స్థాయిల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థినీ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడం జరిగింది. అభినందనీయమని విశ్రాంత ఉపాధ్యాయులు అయ్యవారమ్మ, తిరుపాల య్య, సుబ్బరాయుడులు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దచెప్పలి స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో 1998-1999 -ఎస్ఎస్ సీ బ్యాచ్‌కు చెందిన 50 మంది విద్యార్థినీ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ఆనాడు విద్య పట్ల ఎంతో మక్కువతో ఉపాధ్యాయులకు అత్యున్నత స్థానం కల్పించి మంచి క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి మీరు ఎంతో మంది ఉన్నత శిఖరాలకు ఎదగడం సంతోషదాయకమన్నారు. విద్యార్థి దశలో గడిపిన ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ మిత్రుల మధ్య ఆత్మీయతా, అనురాగాలతో ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. అంతకుముందే ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, తమతో పాటు కలిసి చదువుకున్న స్నేహితులను దాదాపు 24ఏళ్ళ తరువాత కలుసుకోవడం మరపురాని జ్ఞాపకం అంటూ ఆనాటి సంఘటనలను గుర్తు చేసుకుంటూ తాము చేసిన చిలిపి పనులను నెమరు వేసుకున్నారు.

డివైఎఫ్ఐ పట్టణ మహిళా కన్వీనర్‌గా సి.గురుదేవి, కో కన్వీనర్‌గా నాగేశ్వరి ఎన్నిక

విశాలాంధ్ర-అట్లూరు : డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ మహిళా కన్వీనర్‌గా సి.గురుదేవి, కో కన్వీనర్‌గా నాగేశ్వరిలను మరో ఆరు మందిని సభ్యులుగా ఎన్నిక చేసినట్లు డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ మహిళా కన్వీనర్ సి గురుదేవి కో కన్వీనర్‌గా నాగేశ్వరిలు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో డివైఎఫ్ఐ పిలుపులు పోరాటాలకు మేము ముందుంటామని అలాగే బద్వేల్ పట్టణంలో నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలపైన మహిళల సమస్యల పైన ప్రజా సమస్యల పైన పోరాటాలు ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి పక్షాన ముందుండి మా వాణి వినిపిస్తామని అలాగే కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం జిల్లాలో పరిశ్రమల కోసం నిరుద్యోగులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన బద్వేల్ పట్టణ అభివృద్ధి పైన విద్యార్థి విద్యార్థినీలు సమస్యల పైన పోరాడుతామని మా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు ముందుగా ఆ రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ డివైఎఫ్ఐ యువజన సంఘాన్ని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తామని మా మీద పెట్టుకున్నటువంటి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పనిచేస్తామని వారు తెలిపారు.

పూలంగి సేవలో చెన్నకేశవుడు

విశాలాంధ్ర - వల్లూరు : పవిత్ర పుణ్యక్షేత్రం దక్షిణ కాశీ వల్లూరు మండలంలోని పుష్పగిరిలో ఆదివారం పూలంగి సేవలో చెన్నకేశవ స్వామి దర్శనం ఇచ్చారు. పుష్పగిరి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం వేకదాము నుంచి వేద పండితులు చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వివిధ పుష్పాలతో స్వామివారి మూలవిరాట్‌కి అలంకరించారు. శ్రీ కామాక్షి వైద్యనాథేశ్వర స్వామి ఆలయంలో భక్తుల పెద్ద ఎత్తున స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

అనుమతులు లేని వెంచర్ల వ్యాపారం షురూ..!

బ్రోచర్ల ద్వారా విస్తృతప్రచారం- కొనుగోలుదారులకు రాయితీలు
ప్లాట్ల యజమానులకు విందుబోజనం- చోద్యం చూస్తున్న పురపాలిక యంత్రాంగం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలో అనుమతులు లేని వెంచర్ల ఏర్పాటుపై ఎంత గగ్గోలు పెడుతున్నప్పటికీ నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్న తరహాలో పురపాలిక యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో ఓ వెంచరు నిర్వాహకుడు తమ వ్యాపార ప్రచారానికి తెరలేపిన వైనం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. సదరు వెంచరు యజమానులు ఏకంగా బ్రోచర్లను ముద్రించి పంపిణీ చేస్తూ తమ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేస్తే భారీగా రాయితీలు ఉంటాయంటూ చేస్తున్న ప్రచారం ఊపందుకుంది. సదరు బ్రోచర్‌లో లొకేషన్ హైలెట్స్ పేరిట వివిద అంశాలను అందులో పొందుపరిచి ప్లాట్ల కొనుగోలుదారులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్న తీరు చర్చకు దారితీస్తోంది. వ్యాపారంలో భాగంగా నిర్వాహకులు ప్రొద్దుటూరులో భారీ విందు ఏర్పాటు చేసినట్లు కూడా సమాచారం. అసలు విషయం ఏమిటంటే ఎవరైనా వ్యాపారాలు చేసుకోవచ్చు ఆకట్టుకునేందుకు రాయితీలు ప్రకటించవచ్చు. కానీ ముఖ్యమైన పురపాలిక అనుమతులు లేకుండా వ్యాపారానికి తెరలేపిన తీరు ఆలోచించదగ్గ అంశం. ఒకవేళ ఎవరైనా ఇందులోని ప్లాట్లను కొనుగోలు చేసిన పిదప ఏ పద్ధతిలో రిజిస్టర్ చేయిస్తారో అర్థంకాని అంశమని పలువురు అభిప్రాయపడుతున్నారు. అలాగే గృహ నిర్మాణాలకు సంబంధించి పురపాలిక ప్లాన్ అప్రువల్ ఏ రూపంలో మంజూరు చేస్తారో సంబంధిత పురపాలిక ఉన్నతాధికారులే స్పష్టత ఇవ్వాల్సిఉంది. ఓ వైపు మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ అనుమతులు లేని వెంచర్లపై దృష్టి సారించామని అలాంటి భూముల సర్వే నెంబర్లను సబ్‌రిజిస్టార్ కార్యాలయంలో బ్లాక్ లిస్టులో ఉంచుతామని తాజాగా హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వీటిని బేఖాతరు చేస్తూ ఆదివారం వెంచర్ల బ్రోచర్లు పట్టణంలో చక్కర్లు కొట్టడం వింతగా అనిపించకమానదు. కమీషనర్ హెచ్చరికలు కార్యాచరణలో నిజమైతే వెంచర్ల నిర్వాహకులు కొనుగోలుదారుల పేరిట ఆయా స్థలాలను ఎలా రిజిస్టర్ చేయిస్తారోనని పలువురు అనుమానాలు వ్యక్తం చేయడం కనిపిస్తోంది. అధికారులు ఒకలా..వెంచర్ల యజమానులు మరొకలా వ్యవహరిస్తున్న బిన్నమైన తీరు కొనుగోలుదారులలో ఆలోచన రేకెత్తిస్తోంది. రూ.కోట్లతో వ్యాపారాలు చేసే వెంచర్ల యజమానులు నియమ నిబంధనల మేరకు పురపాలిక అనుమతులు ఎందుకు తీసుకోరో ఎవ్వరికీ బోదపడడం లేదు. అనుమతులులేని వెంచర్ల స్థలాలలో నిర్మాణాలకు అవసరమైన ప్లాన్ అప్రువల్ ఎలా మంజూరు చేస్తున్నారో పురపాలిక పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు సమాధానం చెప్పాల్సిఉంది. స్థానిక పురపాలిక పరిధిలో అక్రమ లే అవుట్‌ల ఏర్పాటు వ్యవహారంపై అటు మున్సిపల్ ఆర్డీ, ఇటు జిల్లా కలెక్టర్ జోక్యంచేసుకొని పురపాలిక రాబడికి బాటలువేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

దార్విన్ సిద్ధాంతాన్ని పునరుద్ధరించాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-బద్వేల్ : స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ బద్వేల్ ఏరియా కార్యదర్శి ఎం అశోక్ మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల నుంచి కొన్ని పాఠాలను తొలగించి చరిత్రను కనుమరుగు చేసే విధంగా 12వ తరగతి పాఠ్యపుస్తకాలలో మొగల్ చరిత్రను తొలగించడం ఇప్పుడు పదో తరగతి పుస్తకం నుంచి డార్విన్ ప్రతిపాదించిన శారీరక పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడం పై అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సైన్స్ ప్రాథమిక ఆవిష్కరణ గురించి తెలియకపోతే వారి ఆలోచన ధోరణి కుంటూ పడే అవకాశం ఉందన్నారు. పరిణామ జీవ శాస్త్రాన్ని అర్థం చేసుకోవడం దానిపై పట్టు సాధించడం జీవ శాస్త్రంలోని ఉప శాఖలకు చాలా ముఖ్యమని అంతేకాకుండా మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి కూడా చాలా కీలకమని తెలిపారు. ఇటీవల విడుదల చేస్తున్న పదో తరగతి పాఠ్యపుస్తకాలలో సైన్సు సబ్జెక్టులలో చాప్టర్ 9 ను కేవలం హెరిడిటీగా మాత్రమే ఉంచినట్లు తెలిపిందన్నారు. అంతకుముందు తొమ్మిదవ చాప్టర్లో హెరిడిట్ అండ్ ఇవల్యూషన్ అని ఉండేదన్నారు. ఈ చాప్టర్ నుంచి తొలగించిన భాగాల్లో చార్లెస్ రాబర్ట్ డార్విన్ అర్జున్ ఆఫ్ లైఫ్ ఆన్ ఎర్త్ మాలెక్యులర్ ఫైలోజేని ఎవల్యూషన్ ట్రేసింగ్ ఇవాతూషనరీ రిలేషన్ షిప్ వంటివి తొలగించి చరిత్రనే కనుమరుగయ్యేలా చేశారన్నారు. ఈ విషయంపై మేధావులు శాస్త్రవేత్తలు కూడా స్పందిస్తున్నారు. వారితో ఏకీభవిస్తూ ఏఐఎస్ఎఫ్ పోరాటానికి సిద్ధమవుతుందని రానున్న రోజుల్లో డార్విన్ సిద్ధాంతాన్ని పునరుద్ధరణ చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, బన్నీ, అధ్యక్షులు రవి, పాలకొండలు, గణేష్, విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం: టీడీపీ

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4సంవత్సరాలు అవు తున్న ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని, రాష్ట్రాభివృద్ధి జరిగి ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో మున్సిపల్ పరిధిలోని 38వ వార్డు శ్రీరామ్‌నగర్‌లో 55వ రోజు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అపద్ధపు వాగ్ధానాలు చెప్పి వైకాపా అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రొద్దుటూరులో అవినీతి పెరిగిపోయిందని, మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం లాంటివి ఎక్కువ అయ్యాయని అన్నారు. రోజుకొక ప్రజా విధానాలతో ప్రజలపై ఆర్ధిక భారాలను మోపుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించారని అన్నారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగ, జే-ట్యాక్స్ భయంతో కంపెనీలు పక్క రాష్ట్రాలకు పారిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు ఇంచార్జ్ సునీల్‌కుమార్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, బండి ఆనంద్, మేరువా మూర్తి, గోపవరం గౌస్, టీడీపీ నాయకులు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

పుష్పగిరి తిరుణాలలో అన్నదానం

విశాలాంధ్ర - వల్లూరు : ఎర్రగుడి పాడు శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి భజన బృందం ఆధ్వర్యంలో వరుసగా 18వ వార్షికోత్సవ అన్నదానం నిర్వహించారు. కమలాపురం మండలంలోని ఎర్రగుడిపాడు గ్రామంలో వెలిసిన పురాతన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం తరఫున గ్రామ పెద్దల సహకారంతో భజన బృందం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వల్లూరు మండలంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగ పిలవబడుతున్న పుష్పగిరి క్షేత్రంలో తిరుణాల సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఎర్రగుడిపాడులోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి భజన బృందం అన్నదాన కార్యక్రమాన్నివరుసగా 18వ సంవత్సరం నిర్వహించింది.

దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

విశాలాంధ్ర- చెన్నూరు : ప్రస్తుతం నెలకొన్న అధిక ఉష్ణోగ్రతలు, వడ గాల్పు లు నుండి ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండలాల పరిధిలో అలాగే గ్రామాలలోని రహదారుల ప్రక్కన చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల అలాగే బాటసారుల దాహార్తి తీర్చడం మహా పుణ్య మని అమరావతి మైత్రి సమితి గౌరవ అధ్యక్షులు కాశీభట్ల సత్య సాయి నాథ శర్మ అన్నారు. సందర్భంగా ఆయన ఆదివారం ఉదయం మండలంలోని రామన పల్లె బీసీ కాలనీ కూడలి వద్ద అమరావతి మైత్రి సమితి అధ్యక్షులు పెద్ద బుద్ధి వెంకట శివప్రసాద్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారస్తులు, అసోసియేషన్ వారు ప్రజల దాహార్తిని తీర్చడానికి మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టి మంచి నీటితోపాటు, మజ్జిగ, అలాగే, పానకం ఏర్పాటుచేసిన అమరావతి మైత్రి సమితి అధ్యక్షులు పెద్ద బుద్ధి వెంకట శివప్రసాద్ ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో అమరావతి మైత్రి సభ్యులు శంకరయ్య బ్రహ్మయ్య, రవి, గంగాధర్, జనార్దన్ పాల్గొన్నారు.

వేసవికాలపు దుక్కులు - రైతులకు బహుళ ప్రయోజనాలు

విశాలాంధ్ర- తొండూరు: వేసవి కాలపు దుక్కులు రైతులకు బహుళ ప్రయోజనాలు కలిగిస్తాయి. ఏడాది పొడవునా సాగు చేసే పంటలకు ఈ దుక్కులు ఎంతో ఉపయోగపడతాయి. ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లు పూర్తయిన అనంతరం జనవరి లేదా ఫిబ్రవరి నుంచి రైతులు పంట విరామం పాటిస్తారు. తదుపరి సేద్యాలకు సమయం వచ్చే వరకు వేసవిలో ఎదురు చూస్తారు. తొలకరి లేదా ముంగారి చినుకులు ప్రభావం వేసవి కాలపు దుక్కులపై ఆధారపడి ఉంటాయి. ఉగాది పండుగ అనంతరం మొలకల పౌర్ణమి వస్తుంది. ఇక్కడ నుంచి వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతుంది. ముఖ్యంగా నైరుతీ రుతుపవనాలు కూడా వ్యవసాయ పంటలకు మిక్కిలి దోహదపడతాయి. అయితే ఈ లోపు కాసిన్ని పదును వర్షాలు కురిస్తే రైతులు దుక్కుల వైపు మొగ్గు చూపుతారు. ఏరువాక సేద్యాలను పూర్తి చేసుకున్న అనంతరం రుతువనాల వాతావరణం వల్ల వచ్చే పదును వర్షాలు ఖరీఫ్ సీజన్‌లో సాగించే పంటలకు ఉపయోగపడతాయి. భూమి ఉగ్గురేగిన తర్వాత సేద్యాలకు ఉపక్రమించడం పంటలకు అనుకూలంగా ఉంటుందని వ్యవసాయ అధకిరారులు చెబుతున్నారు. అలాగే భూమికి ఏటవాలుగా సేద్యం చేయాలి. దీని వల్ల భూమిలోపని ఉండే క్రిములు, కీటకాలు తీవ్రమైన ఎండలకు నశిస్తాయి. అదే విధంగా దుక్కులను లోతుగా చేయాలి. దీని వల్ల కూడా వర్షాభావ పరిస్థితులల్లో సాగులో ఉన్న పంటలకు కాస్త ఊరట కలుగుతుందని రైతులు వెల్లడించారు. మట్టి తదితర వాటిని చేలకు చేరవేయాలి. ఇవన్నీ పూర్తయిన తర్వాత పదును వర్షాలు వస్తే ఖరీఫ్ సీజన్‌లో కాసిన్ని పంటలు పండించుకునే వెసులుబాటు ఉంటుంది. ముఖ్యంగా రసాయనిక ఎరువుల వినియోగానికి పూర్తిగా స్వస్తి పలికి, ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, అలాగే సేంద్రీయ ఎరువులను వాడటం వల్ల అటు భూమి సారవంతంగా ఉండటంతో పాటు నాణ్యమైన దిగుబడి చేతికందే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు తెలిపారు. ఆ దిశగా ఈ ఏడాది రైతన్నలకు ప్రకృతి సహకరించాలని ఆశిద్దాం.

ఘనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి 32 వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని సంబటూరు గ్రామంలో వెలిసిన లక్ష్మి చెన్నకేశవ స్వామి 32వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఎగ్జిక్యూటివ్ అధికారి దేవాదాయ శాఖ గ్రామ ప్రజలు స్వామి వారి విలవేల్పుగా కొలిచే భక్తులు ఆధ్వర్యంలో ఘనంగా ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు తెల్లవారుజామునే శ్రీదేవి భూదేవి సమిత చెన్నకేశవ స్వామి వారి కళ్యాణానికి వేద పండితులు స్వామివారి విగ్రహాలను పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని మండల పరిధిలోని భక్తులకు కనువిందు కలిగించింది స్వామివారి కల్యాణం అనంతరం పెళ్లి భోజనాలు వడ్డించారు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి 32వ వార్షికోత్సవం పునస్కరించుకొని రాజులచే రాతి దూలము లాగే పోటీలు (పాల పండ్లు) ఎడ్లచే రాత్రి దూలముపోటీలు నిర్వహించారు ప్రథమ బహుమతి రూ 30016 కీర్తిశేషుల లోమడ నాగిరెడ్డి భార్య పార్వతముల కుమారుడు శంకర్ రెడ్డి రామసుబ్బారెడ్డి అనంతపురం జిల్లా వాసులు రెండో బహుమతి 20000 కీర్తిశేషులు జంపాల నారాయణరెడ్డి జంపాల ఎల్లారెడ్డి వారి కుమారుడు నరసింహారెడ్డి శ్రీకాంత్ రెడ్డి మూడో బహుమతి రూ 15000 కమలాపురం గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి నాలుగో బహుమతి రూ 10000 జంపాల రమణారెడ్డి కర్టాటిక శివారెడ్డి ఐదో బహుమతి రూ. 5000 రూపాయలు చిట్టిబోయిన శ్రీరాములు ఆరో బహుమతి రూ.3000 జంపాల వెంకటరెడ్డి వీరమ్మ కుమారుడు గంగిరెడ్డి ఏడో బహుమతి రూ. 2000 తాటి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి రాతి దూలము దాత కీర్తిశేషులు పుత్త శివారెడ్డి కుమారుడు మీరు దాతలుగా నిలిచారు ఎడ్ల పందాల్లో విజేతలుగా నిలిచిన వారికి పై తెలుపబడిన బహుమతులను నగదు రూపంలో వారికి అందజేశారు. సాయంత్రం ఉయ్యాల సేవ కళాకారులు వచ్చే ఉయ్యాల సేవ పాటకచేరి మరోపక్క స్వామివారి ఊరేగింపు పునస్కరించుకొని చెక్కభజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పథకం ప్రకారమే చంద్రబాబుపై దాడి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : ఒక పథకం ప్రకారం ఎర్ర గొండ పాలెం లో చంద్రబాబుపై దాడి సిబిఐతో లేక ఎన్ఐతో విచారణ జరిపించాలని కడప సిటీ ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య అన్నారు. నిన్న జరిగిన రాళ్లదాడిని తీవ్రంగా ఖండిస్తున్న కడప సిటీ ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య ఎల్ శివ శంకర్ రెడ్డి అడ్వకేట్ ఆదిమూలపు సురేష్ ఒక ఐఆర్ఎస్ చదువుకున్న వ్యక్తి ఆయన ఒక క్యాబినెట్ మినిస్టర్ ఇలాంటి వ్యక్తి ఒక చిల్లర రౌడీ లాగా షర్టు విప్పి రోడ్డు మీద మోరారించడం ఎంత వరకు సబబు. మొన్న లోకేష్ బాబు ఎస్సీలను ఏదో అన్నట్టు మీ సాక్షి ఛానల్ మీ సాక్షి పేపర్ లో మాపింగ్ చేసుకుని అది ఎస్సీ మంత్రి అయినటువంటి ఆదిమూలపు సురేష్‌ని ఒక పావు లాగా తాడేపల్లి ప్యాలస్ స్క్రిప్ట్ రెడీ చేసి పంపితే దానిని ఆదిమూలపు సురేష్ అమలు చేసే ప్రయత్నం చేశారు. దానికి కొంతమంది పోలీసులు కూడా సహరించారు. చంద్రబాబు పైన ఒక కుట్ర జరుగుతుందని మాకు అనుమానంగా ఉంది. ఎందుకంటే మొన్నా గుడివాడలో నిన్న ఎర్రగుడి పాలెంలో ఇలా దాడి చేసే ప్రయత్నం జరుగుతుంది కాబట్టి ఇది తాడేపల్లి కుట్రగా మేము అనుకోవాల్సి వస్తుంది. ఎందుకనగా ఎన్ఐజి సెక్యూరిటీ ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని అంతమందించే ప్రయత్నం జరుగుతుం దని మా అనుమానం. దీనిపైన లోతైన విచారణ సిబిఐతో లేక ఎన్ఐతో విచారణ చేయించాలని కేంద్ర హెూం శాఖ అయినటువంటి అమిత్ షాని మేము కోరుచున్నాము. కార్యక్రమంలో నాదెళ్ల దస్తగిరి, 47 డివిజన్ ఇంచార్జ్ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ప్రపంచ పుస్తక దినోత్సవం

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రపంచ పుస్తక దినత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యస్ అమీరుద్దిన్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో పుస్తకాలు ప్రముఖ పాత్ర పోషి స్తాయని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వరెడ్డి, వక్తలుగా మోరంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, బి.గురప్ప పాల్గొన్నారు. యం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పుస్తకాలు లేకపోతే నేటి ఆధునిక ప్రపంచం పురోగతి లేదని, జ్ఞాన సముపార్జనకు పుస్తకాలు ఎంతో దోహపడుతుంది అని మెరుగైన జీవితానికి కూడా పుస్తకాలు ఉపయోగపడతాయన్నారు. బి.గురప్ప, ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చదువు సంపూర్ణంగా వుండాలి అంటే పుస్తకపఠనం ఎంతో ముఖ్యమైనది అని పూర్వం తాళపత్ర గ్రంథాలు చదవడానికి కొందరికి మాత్రమే అవకాశం వుండేది నేడు పుస్తకాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత అందరూ చదువు కొనే అవకాశం వచ్చిందని నేడు ఆధునిక సమాజంలో అన్ని రంగాల్లో రాణించడానికి పుస్తకాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథాలయ అధికారి పవన్ కుమార్, సుబ్రమణ్యం, సుబ్బమ్మ, విద్యార్థులు, పాఠకులు, జిల్లా కేంద్ర గ్రంథాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : మండలంలోని రామాయపల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగినది. ముఖ్య అతిథిగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచి యనమల సుధాకర్ పాల్గొన్నారు. జ్ఞాన సరస్వతి దేవికి, పూలమాల వేసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. రామాయపల్లె, ప్రాథమిక పాఠశాల ఉపా ధ్యాయులకు, విద్యార్థుల కు మరియు గ్రామ ప్రజలకు యనమల సుధాకర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీశైలం దేవ స్థానం మాజీబోర్డు మెంబర్ సీత వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

గంగమ్మ అనే మహిళకు నివాళి అర్పించిన బీసీఆర్

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : మండల కేంద్ర మైన ఒంటి మిట్టలోని డాక్టర్ సుబ్బారావు కాలనీలో అంకన గంగమ్మ అనే మహిళ (58) అనారోగ్యంతో మృతి చెందింది. తెలుగుదేశం రాజంపేట నియోజ కవర్గ ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు ఆమె మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గంగమ్మకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరి పెద్ద కుమారుడు మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబరుగా తెలుగుదేశం పార్టీ తరపున ఘనవిజయం సాధించారు. ఆమె మృతితో టీడీపీ మంచి కార్యకర్తను కోల్పోయినట్లు బత్యాల చెంగల్‌రాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గజ్జల నరసిం హారెడ్డి, బొబ్బిలి, లాయర్ రామదాసు, పత్తిసుబ్బరాయుడు, గుద్దల వెంకటసుబ్బయ్య, కృష్ణ, చిరంజీవి, పాల్గొన్నారు.

చిత్రావతి సోయగాలను చూతమురారండి..

విశాలాంధ్ర-లింగాల: పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం పార్నపల్లె సమీపంలోని పెంచికల బసిరెడ్డి చిత్రావతి జలాశయం వేసవి వినోదాలకు ముస్తాబైంది. అదిగో ఇదిగో అంటుండగానే వేసవి రానే వచ్చింది, సెలవులు కూడా వచ్చాయి. ఇంకేముంది చిత్రావతి సోయగాలను చూసేందుకు సందర్శకులు కూడా సిద్ధమయ్యారు. గతంలో వేసవి సమయానికి వినోదయాత్రలకు వెళ్లాలంటే ఎక్కడో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితిలేదు. పులివెందుల ప్రాంతంలోనే చిత్రావతి పర్యాటక ప్రాంతం అందుబాటులో ఉంది. ఈ ప్రాజెక్టు నందు పర్యాటకశాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.5.6కోట్ల వ్యయంతో పూర్తయిన అభివృద్ధి పనులను గత ఏడాది డిసెంబరు 2వ తేదీన ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు. ఇక్కడ పర్యాటకుల కోసం జలవిహారం, హెూటల్, పార్కును అందుబాటులోకి తీసుకొచ్చారు. 18సీట్ల సామర్థ్యంగల పాంటూరు బోటు (18సీట్లు), టికెట్ ధర రూ.75లు, అలాగే 20సీట్ల కెపాసిటీగల డీలక్సు బోటులో రూ.50లు, స్పీడు బోట్లకు ఒక్కొక్కరికీ రూ.150లు చొప్పున టికెట్ ధర వసూలు చేసేలా ధరలు నిర్ణయించారు, 15నిముషాలు బోటు విహారం చేసే అవకాశం పర్యాటకులకు కల్పించినట్లు అధికారి ఒకరు తెలిపారు. ఈ వేసవి సెలవుల్లో పర్యాటకులు ఇక్కడ సందడి చేయనున్నారు. చాలా కాలం నుంచి ఇక్కడ సందడి చేయాలన్న పర్యాటకుల ఆకాంక్ష సీఎం జగన్ సంకల్పంతో నెరవేరనుందని చెప్పవచ్చు. అనంత, వైఎస్సార్ జిల్లా సరహద్దు ప్రాంతం పార్నపల్లె సమీపంలో రమారమి 7వేల ఎకరాలల్లో చిత్రావతి ప్రాజెక్టును నిర్మించారు. సుదీర్ఘకాలం తర్వాత ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ప్రాజెక్టు పూర్తి చేసుకుంది. దివంగతనేత వైఎస్సార్ హయాంలో చేపట్టిన గండికోట ప్రాజెక్టు 80నుంచి 85శాతం పూర్తయ్యాక మిగులు నిర్మాణాలను టీడీపీ ప్రభుత్వం పూర్తిచేసింది. తొలిసారిగా 2017లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో గండికోట నుంచి చిత్రావతికి కృష్ణాజలాలు అందించారు.. మొదట 5టీఎంసీల నీటిని చిత్రావతిలో చేర్చారు. ఇక ఈ ప్రాంత వాసి జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 10టీఎంసీల నీటిని చిత్రావతిలో చేర్చారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టులో 9టీఎంసీల నీరునిల్వ ఉన్నట్లు తెలుస్తోంది. శిధిలావస్థలో ఉన్న ఈ ప్రాజెక్టుకు పర్యాటకశాఖ సొగసులు తీర్చిదిద్దింది. ఇప్పుడు పర్యాటకశాఖ ఆధ్వర్యంలో తీర్చిదిద్దిన సోయగాలను తిలకించేందుకు సందర్శకులు కూడా సిద్ధమవుతున్నారని చెప్పడంలో సందేహంలేదు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా





పులివెందులలో సీబీఐ అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్సార్ జిల్లా పులివెందుల పట్టణంలో ఆదివారం సీబీఐ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు నేపథ్యంలో మరోమారు సీబీఐ బృందం పట్టణంలో ప్రవేశించింది. ఆ మేరకు వివేకా హత్య కేసులో అనుమానితుడిగా అభియోగం ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డి ఇంటిలో అనువనువు సోదా చేశారు. వివేకా ఇంటిని పరిసర ప్రాంతాలను కూడా వారు సందర్శించారు. అనంతరం వారు శిల్పారామం తదితర ప్రదేశాలను నిశితంగా పరిశీలించారు. వివేకా వ్యక్తిగత కార్యదర్శి ఇనయతుల్లాను సీబీఐ అధికారులు విచారించినట్లు సమాచారం. వివేకా హత్య కేసు కీలకదశకు చేరుకున్న నేపథ్యంలో సీబీఐ అధికారుల తనిఖీలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అలాగే భారత అత్యున్నత న్యాయస్థానం నందు సోమవారం వివేకా హత్య కేసుకు సంబంధించి సీజేఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టనున్న క్రమంలో సీబీఐ అధికారుల తనిఖీలు సర్వత్రా చర్చనీయాంశమైంది.

జీవోనంబరు 38పై హర్షం

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపును మూడేళ్ల నుంచి 8సంవత్సరాల వరకు పొడిగిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబరు 38 పట్ల ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షుడు బిఎస్ రమణారెడ్డి హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడుదల కోసం ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి జగన్, అలాగే విడుదలకు సహకరించిన విద్యాశాఖ బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, విద్యా కమిషనరు సురేష్, ఎస్‌సిఈఆర్‌టీ డైరెక్టరు ప్రతాప్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు. అదే విధంగా ప్రైవేటు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం మరింత సహకరించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కల్పలతారెడ్డి, రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలకు ప్రైవేటు పాఠశాలల తరుపున అభినందనలు తెలిపారు.

నిరుద్యోగులకు ప్రయోజనం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులను ఎస్‌జీటీలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం నిరుద్యోగులకు శుభపరిణామమని వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ షాహీద్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన ఇక్కడి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడు తూ సకల సౌకర్యాల తో అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా పదివేల అంగన్‌వాడీ కేంద్రాలలో పనులు ప్రారంభమయ్యాయని మిగతా కేంద్రాల్లో కూడా అభివృద్ధి పనులు సాధ్యమవు తాయన్నారు. సంపూర్ణ పోషణ పంపిణీకి ఎస్ఓపి రూపకల్పనతో పాటు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్‌ల పోస్టుల భర్తీకి చర్యలు ప్రారంభమయ్యాయని ఆయన వివరించారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని శిల్పారామంలో రంజాన్ పర్వదినం పురస్కరించుకుని పరిపాలనాధికారి సుధాకర్ పర్యవేక్షణలో ఆదివారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి బావర్చి రెస్టాంటు వారి సౌజన్యంతో పులివెందుల యువరాజా డ్యాన్సింగ్ స్కూల్ ఆధ్వర్యంలో చిన్నారులు అద్భుత ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రాణవాలయ పాహి పరిపాలయ పరమేశి కనులా లయ, శ్రీదేవి కురిసిందనే కరుణాంబురాశి, బలరామ నరసయోాయ, బలరామ నరసయోాయ, అల్లా హే అల్లా ఆ అందాల కన్నుల కన్నీళ్లకు అల్లాహే, బుట్టబొమ్మా బుట్టబొమ్మా, గాజువాక పిల్లా మేము గాజులోళ్లంకాదా, వసూల్ వసూల్ పైసా వసూల్ తదితర పాటలకు చిన్నారుల నాట్య ప్రదర్శనలు ప్రేక్షకులను రంజింపజేశారు. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు యువకిషోర్, రెస్టాంటు శ్రీకాంత్, స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

ఆర్‌జేడీ వెంకట కృష్ణారెడ్డిని సన్మానించిన కృష్మా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తిరిగి రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన వెంకట కృష్ణారెడ్డిని కృష్మా అధ్యక్షుడు లెక్కల జోగిరామిరెడ్డి కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జేడిగా వెంకట కృష్ణారెడ్డిని కొందరి రాజకీయ అవసరాల కోసం అర్ధాంతరంగా బదిలీ చేయడం చాలా దారుణమని తిరిగి డిపార్ట్మెంట్‌కు ఆయన చేసిన సేవలు గుర్తించి ప్రభుత్వం పునః నియమించడం చాలా హర్షించదగ్గ విషయం. ఈ నియామకాన్ని కృష్మా స్వాగతిస్తుందని చెప్పారు.

సమాజ సేవకుడు జూటూరు విజయ్

విశాలాంధ్ర - కమలాపురం : నగరానికి చెందిన జుటూరు విజయ్ కుమార్ సమాజ సేవకుడు రక్త ప్రదాత గా చర్వాణి ద్వారా అత్యంత రక్త ప్రదాతగా నిలిచి ఆ యువకుడు వయసు 31 సంవత్సరం అయితే 27 సార్లు రక్తదానం చేశారు. కమలాపురం నగరంలోని నాలుగు సార్లు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సుమారు 500 పైగానే యువకులు రక్తదాన శిబిరానికి హాజరయ్యి రక్త దాతలుగా నిలిచారు. జుట్లూరు విజయ్ కుమార్ 2018 ఏప్రిల్ నెలలో మదర్ తెరిసా సేవా సమితి ఏర్పాటుచేసి వికృతమైన సేవలు అందించారు. నగర పరిధిలోని కాకుండా జిల్లా వ్యాప్తంగా జుట్లూరు విజయ్ కుమార్ కు తమ సేవ తాతని అందరికీ తెలిసేలా రక్తదానం సేవలు నిర్వహించారు. ఎవరికైనా రక్తం అవసరం అయితే వెంటనే విజయ్ కుమార్ మొబైల్ నెంబర్ ఫోన్ చేసి అత్యవసరమైన సమయాలలో రక్త దాతలను ఏర్పాటు చేసి రక్తదానం నిర్వహించేవారు. తను కూడా మూడు మాసాలు తర్వాత రక్త రిమ్స్ అక్క చెల్లెలు తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారి విషయం తెలుసుకొని రక్తదానం చేశారు. మరోపక్క కరోనా సమయంలో సహాయాలు అందించారు.

ప్రొద్దుటూరుకు చేరిన మైలవరం నీరు
శాశ్విత తాగునీటి పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ప్రజలకు శాశ్వితంగా త్రాగునీటి పరిష్కారం అమృత్ పథకం ద్వారా ప్రొద్దుటూరు 2 కుళాయిల వద్దకు చేరుకున్న నీటిని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. ఆదివారం 2కొళాయిల వద్దకు మైలవరం నుంచి వచ్చిన నీటిని పరిశీలించారు. అలాగే అక్కడే నీటి శుద్ధి ప్లాంటును పరిశీలించారు. మైలవరం నుండి వచ్చిన నీరు ఈ శుద్ధిప్లాంట్ ద్వారా శుద్ధిచేసి ప్రజలకు ప్రతి రోజు నీటిని అందిస్తామన్నారు. ప్రస్తుతం పట్టణంలో ఉన్న ట్యాంకులకు నీటిని వదిలి ఎక్కడయిన లీకులుంటే వాటిని సరిచేసి నెలరోజుల్లోగా ప్రతి రోజు త్రాగునీటిని ప్రజలకు అందించాలన్నదే తమ చిరకాలవాంఛ అని అన్నారు. ప్రొద్దుటూరుకు శాశ్వితంగా నీటిని అందిచాలన్నదే తన ధ్యేయం అన్నారు. గతంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రొద్దుటూరుకు నీటి సమస్య ఉండేదన్నారు. ఇప్పుడు అదే పరిస్థితిని అధిగమించి ప్రజలకు త్రాగునీటిని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, పోరెడ్డి నరసింహారెడ్డి, కామిశెట్టిబాబు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జగనన్నే మా నమ్మకంకు అపూర్వ స్పందన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరం 17వ డివిజన్‌లోని ప్రొపెసర్ కాలనీలో డిప్యూటీ మేయర్ బి.నిత్యానంద రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిం చిన జగనన్నే మా నమ్మకం కార్యక్ర మానికి అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు విలేజ్ క్లినిక్ల ద్వారా ప్రజలు అందుతున్న వైద్య సేవల గురించి, నవరత్నాల్లో ఉన్న ప్రతి పథకాన్ని పేదలకు అందిస్తున్న విధానాన్ని, ప్రతినెల వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు అందిస్తున్న సామాజిక పెన్షన్ల గురించి వివరించారు. పేద ప్రజలకు అందించే ప్రతి పథకాన్ని విద్యార్థుల ఖాతాలో పడే విధంగా సచివాలయం మరియు వాలంటీర్ల వ్యవస్థ ద్వారా విజయవంతంగా చేస్తు న్నట్లు వివరించారు. విద్యార్థులకు ఫీజులకు సంబంధించి ఎటువంటి సమస్యలు లేకుండా సకాలంలో అందించడం ఒక జగనన్నకే సాధ్యమని వెల్లడించారు. పేదల కోసం రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడానికి ముందు ఉంటాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, రాబోయే ఎన్నికల్లో జగనన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించి మరింత సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శేషారెడ్డి, శ్రీరాములు, రమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పక్షానే ప్రజలు: జడ్పీటీసీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలో 90శాతం మేర ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి వారు బాసటగా నిలుస్తున్నారని జరగ నున్న ఎన్నికల్లో కూడా తమ పార్టీ అధికారంలోకి మరోమారు రానుందని ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేసి ఆర్థిక ప్రయోజనాలు చేకూరుస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని ఆయన చెప్పుకొచ్చారు. అర్హుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరిస్తూ ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా ప్రయోజనం చేకూరుస్తున్న ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. దీనిని చూసి ఓర్వలేని విపక్షాలు తోడేళ్ల మందలా ఏకమై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆయన దుయ్యపట్టారు. విజ్ఞులైన ప్రజలు వాస్తవాలు గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గతంలో ఎన్నడు లేనివిధంగా ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి అభివృద్ధి పనులు సాధించారని ఆయన గుర్తుకు తెచ్చారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి బాసటగా నిలవాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఈ సమా వేశంలో వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు పొరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సత్తార్, సచివాలయ కన్వీనర్ నరేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మంగారి సన్నిధిలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన వీరబ్రహ్మేంద్ర స్వా మి ఆలయాన్ని మాజీ మం త్రి, జమ్మలమడుగు ఎమ్మె ల్సీ పొన్నపురెడ్డి రామ సుబ్బారెడ్డి ఆదివారం బ్రహ్మంగారిని దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం యాజమాన్యం ప్రత్యేక స్వాగతం పలికి బ్రహ్మంగారికి ప్రత్యేకపూజలు చేపట్టారు. అనంతరం బ్రహ్మంగారి కాలజ్ఞానం గురించి ఆలయ అర్చకులు బ్రహ్మంగారి కాలజ్ఞానం గురించి జరిగింది, జరగబోయేది కాలజ్ఞాన విశయాలు వారికి తెలియజేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందచేశారు. అనంతరం ఆయనకు పూలమాలలతో సత్కరించారు. ఆలయ పీఠాధిపతులు వీరశివకుమార్ స్వామి ప్రత్యేకస్వాగతం పలికి పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మఠం టౌన్ ఎంపీటీసీ సభ్యులు మనోహర ఆచారి, మాజీ సర్పంచ్ భూమిరెడ్డి కృష్ణారెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, ధర్మశెట్టి వీర, బాలకృష్ణ, బ్రహ్మయ్యస్వామి పాల్గొన్నారు.

ఘనంగా చౌడేశ్వరి జ్యోతి మహోత్సవాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని నర్సన్నపల్లె గ్రామంలో గత 2రోజులుగా శ్రీ చౌడేశ్వరి జ్యోతి మహోత్సవాలను అంగరంగా వైభవంగా గ్రామ పెద్దలు కుల, మతాలకు అతీతంగా జ్యోతి మహోత్సవాలను చేపట్టారు. గత రెండురోజుల నుండి చౌడేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక కార్యక్రమాలతో పాటు అమ్మవారికి వివిధ కార్యక్రమాలను చేపట్టారు. గ్రామోత్సవం కూడ విజయవంతంగా చేపట్టారు. చౌడేశ్వరి దేవి ఉత్సవాలను విజయవంతంగా చేపట్టారు. బంధుమిత్రులు, కుటుంబసభ్యులు, అమ్మవారి ఉత్సవాలను తిలకించేందుకు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పేదరికం పోవాలంటే చదివే మార్గం..!

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ పట్టణం మహేశ్వర్ రెడ్డి హై స్కూల్ క్యాంపస్ నందు దీప్తి కోచింగ్ సెంటర్ ఫేర్‌వెల్ ఫంక్షన్ సమావేశం ఆదివారం ఉజరిగింది. ఈ సభకు సర్వ శిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ అంభవరం ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్. వెంకటసుబ్బయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో పేదరికం అసమానతలు సమూలంగా నిర్మూలించాలంటే చదువే ఏకైక మార్గమని నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా ఈ సమాజానికి దిక్సూచిగా ఉండాలని వారు కోరారు. ఈ దీప్తి కోచింగ్ సెంటర్ నందు ఎంతో ప్రతిష్టాత్మకమైన నవోదయ, సైనిక్ స్కూల్స్ నందు మన రాష్ట్రంలోనే కాకుండ ఇతర రాష్ట్రాలలో కూడా సీట్లు పొందడం అత్యంత అభినందనీయమని కోచింగ్ సెంటర్ డైరెక్టర్ కొండూరు ప్రవీణ్ కుమార్ ను వారి సతీమణి సునీతను వారి సిబ్బందిని అభినందించారు. ఈ సంవత్సరం అత్యధికంగా సీట్లు సంపాదించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపవరం ఎంఈఓ చెన్నయ్య, మహేశ్వర్ రెడ్డి హై స్కూల్ కరస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డి, హెడ్మాస్టర్ కుమార్, బద్వేల్ కళా పీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివరెడ్డి, రామచంద్రారెడ్డి, జమాల్ బాషా, సీపీఎం పట్టణ కార్యదర్శి కే శ్రీనివాసులు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు నల్లిపోగు నాగేశం. హ్యూమన్ రైట్స్ కన్వీనర్ శ్రీనివాసులు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని. డీహెచ్‌పీఎస్ నాయకులు తుమ్మలూరు ఆనంద్ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో సానుభూతి పొందేందుకే రాళ్ళ దాడులు: వైసీపీ

విశాలాంధ్ర-సిద్దవటం : రోజు రోజుకూ క్షీణిస్తున్న టీడీపీ పార్టీ ప్రజల సానుభూతి పొందేందుకే వారి పార్టీకి చెందిన కార్యకర్తలతో చంద్రబాబు రాళ్ళ దాడులు చేయించుకుని వైకాపా నాయకులపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని జగనన్న సచివాలయ మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. మండలంలోని నేకనాపురం సమీపంలో ఆదివారం విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎర్రగొండ పాలెంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటించారన్నారు. ఈ సందర్భంగా ఆయన కాన్వాయ్ పై కొందరు అల్లరి మూకలు రాళ్లదాడి జరిగినట్లు ఆరోపిస్తూ వైకాపా పై నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైకాపా కు ఓటమి భయం మొదలైందని, ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి ఓటమి భయం పట్టుకున్నట్లు టీడీపీ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. శాసన మండలిలో వైకాపా కు చెందిన ఎంఎల్సీల బలమెంతో, టీడీపీ ఎంఎల్సీ లు ఎందరున్నారో తెలుసుకుని మాట్లాడాలన్నారు. రాష్ట్ర ప్రజానీకం వచ్చే సార్వత్రిక ఎన్నికలల్లో మళ్ళీ వైసీపీకే అధికారం ఇస్తారని పసిగట్టిన చంద్రబాబు నాయుడు రాళ్ళ దాడి డ్రామా ఆడుతున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా వైకాపా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అలిపిరి ఘటన నుంచి చంద్రబాబు రాజకీయ సానుభూతి ఎత్తులు ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి శ్రీకాంత్ రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నీలకంఠా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఆలం చైతన్య, యల్లారెడ్డి, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి, డ్రిప్పు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోట్లాది భారతీయుల హృదయాలే రాహుల్‌కు సదనాలు

విశాలాంధ్ర-వేంపల్లె: కోట్లాది రూపాయల హృదయాలే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్‌గాంధీకి సదనాలని ఆ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి పదవినే త్యాగం చేసిన రాహుల్ గాంధీకి ప్రభుత్వ బంగళాలు ఒక్కలెక్క కాదన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం రపమాదంలో పడి కక్ష రాజకీయాలు, రోజురోజుకు అధికమయ్యాయన్నారు. ఒక చిన్న కారణంతో రాహుల్‌కు రెండేళ్ల శిక్ష విధించడం, దాన్ని సాకుగా చూపి లోక్‌సభ సభ్యుడి గా అనర్హత వేటువేయడం దాన్ని మరోసాకుగా చూపి బంగళాను ఖాళీ చేయించడం దుర్మార్గమన్నారు. రాహుల్ ముత్తాత మోతీలాల్ నెహ్రూ దేశం కోసం కోట్లాది రూపాయల ఆస్తులను దానం చేశారని తెలిపారు. ఆగర్భ శ్రీమంతుడై ఉండి దేశం కోసం 9ఏళ్ళు దుర్భర జైలుజీవితం గడిపిన విషయాన్ని గుర్తుచేశారు. ఇలా చెప్పుకుంటూపోతే నెహ్రూ కుటుంబ చరిత్ర చాలా ఉంద న్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీ కుట్రపూరిత రాజకీయాలకు ఉసిగొల్పుతోందన్నారు. ప్రజా వ్యతిరేక విధానలు అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విషయానికి వస్తే తీరని అన్యాయం చేసిందన్నారు. బీజేపీ అధికారం చేపట్టి దాదాపు 8సంవత్సరాలు పూర్తికావస్తున్నా ఇంత వరకు విభజన అంశాలను నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఆరు సూత్రాల అమలు చేస్తుందన్నారు. వంట గ్యాస్ సిలెండరు ధర రూ.500లకే అందిస్తారని, అలాగే ప్రతి రైతుకు రూ.3లక్షల వరకు రుణమాఫీ ఉంటుందన్నారు. అధికారంలోకి రాగానే ప్రత్యేకహోదాపై తొలిసంతకం చేస్తానని, రాహుల్‌గాంధీ ఏనాడో హామీనిచ్చారన్నారు. కావున ఈ దుస్టచతుష్టయం కంటే కాంగ్రెస్‌పార్టీనే ఎంతో ఉత్తమమని తులసిరెడ్డి పేర్కొన్నారు.

చిన్న సుబ్బయ్యకు ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులుగా అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ ఎన్నిక అయిన సందర్భంగా ఆదివారం కడప నగరం వైయస్సార్ ప్రెస్ క్లబ్బు లో ఆయనను ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఏంఈఎఫ్, వి హెచ్ పీ ఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విహెచ్‌పీఎస్ నూతన రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ వికలాంగుల ఫించన్ 6000 రూ. పెంచాలని, తొలగించిన 95000 వేల ఫించన్లను వెంటనే పునరుద్ధరించాలి అన్నారు. అలాగే రోస్టర్ పాయింట్ టాప్ టెన్ లో పెట్టాలనీ, విహెచ్‌పీఎస్ ఉద్యమాల ద్వార సాదించుకొన్న 2016 చట్టాన్ని ప్రభుత్వం ద్వారా సాదించుకొన్నాం అన్నారు. ముఖ్యంగా భ్యాక్ లాక్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ శివయ్య మాదిగ, విహెచ్ పీ ఎస్ జిల్లా అధ్యక్షుడు డి. మాతయ్య, వి హెచ్ పీ ఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పూసపాటి రెడ్డయ్య, ఏం ఈ ఎఫ్ పిచ్చికి బాబు, ఏంఆర్ పి ఎస్ జిల్లా కన్వీనర్ వెంకటేష్ మాదిగ, వి హెచ్ పీ ఎస్ నగర అధ్యక్షుడు బి ప్రసాద్, విహెచ్‌పీఎస్ నగర ప్రధాన కార్యదర్శి డి నాగయ్య, విహెచ్ పీ ఎస్ కార్యదర్శి అరిపుల్లా, ఓబయ్య, అంజి, లలిత, ప్రేమలత, సులోచన తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: తీవ్ర వైకల్యంతో బాధపడుతున్న వారి కంటే తీవ్ర వైకల్యంగల పూర్తి స్థాయి వికలాంగులను ప్రభుత్వమే అన్ని విధాలా ఆదుకోవాలని వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి కోరారు. పట్టణ పరిధిలో నివాసముం టున్న దిద్దెకుంట హరిప్రసాద్ రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో రెండుకాళ్లు పనిచేయలేదన్నారు. దీర్ఘకాలంగా బయటి ప్రపంచాన్ని చూడకపోవడం, డి విటమిన్ లోపం కారణంగా ఎముకల పటుత్వం తగ్గిపోవడం వివిధ రకాల వ్యాధులకు గురయ్యా రన్నారు. హరిప్రసాద్ దయనీయస్థితిని గుర్తించిన తాను ఈ విష యాన్ని యురేనియం ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ బొగ్గుల సుగుణాధరెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన మిత్రుడు ఇప్పట్లకు చెంది మాజీ సైనికోద్యోగి సురేష్‌బాబు ఆర్థిక సహకారంతో సప్తగిరి హెూటల్ వద్దగల మల్లికార్జున ఫర్నీచర్ షాపులో వీల్‌చైర్ ఏర్పాటు చేశారు. దివ్యాంగుడికి చేయూతనం దించిన సురేష్‌బాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సోమేశ్వర్‌రెడ్డి, సెయింటర్ మస్తాన్ పాల్గొన్నారు.

బీజేపీ పాలన దేశానికి ప్రమాదకరం: సీపీఐ

విశాలాంధ్ర-గోపవరం : దేశంలో బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు దేశానికి తీరని ఆటంకం కలిగించేవిగా ఉన్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వి వీరశేఖర్ పేర్కొన్నాడు. ఆదివారం నాడు బద్వేల్ పట్టణంలో బిజెపిని గద్దించండి. దేశాన్ని కాపాడండి అనే నినాదంతో వీధివీధుల కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించకపోతే దేశం 70 సంవత్సరాల వెనక్కి వెళుతుందని ఆయన దోషం చెప్పాడు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి జగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దల్లపల్లి బాలు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగా వెంకటరమణ, సిపిఐ రూరల్ కార్యదర్శి ఇమ్మానియేల్, సిపిఐ టౌన్ సహాయ కార్యదర్శి జిఎల్ నరసింహ, టౌన్ కార్యవర్గ సభ్యులు నాగేష్, సుబ్బరాయుడు, పాండు, ఏసన్న మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ ఎక్కబోతున్న వైసీపీ సీనియర్లు?

అధిష్టానంపై అలకబూనిన నేతలు- ప్రాధాన్యత లేదంటూ అసహనం

విశాలాంధ్ర - చెన్నూరు : మండలంలో వైసీపీ సీనియర్ నేతలు త్వరలో సైకిల్ ఎక్కబోతున్నారా! అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ సీనియర్ నాయకులంతా గతంలో ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా, సర్పంచులుగా పదవులు అనుభవించిన వారే. వారు ఏ పార్టీలో ఉన్న వారి బలగంతో పార్టీ శ్రేయస్సు కోసం కష్టపడినవారె. అయితే ప్రస్తుతం అధికార పార్టీలో ఉన్నప్పటికీ తగిన ప్రాధాన్యత లేదంటూ, అలాగే స్థానిక ఎమ్మెల్యే వారికి ఏమాత్రం విలువ ఇవ్వకుండా చిన్నపాటి నాయకులను వెనకేసుకొస్తూ ఉండడంతో వీరికి మింగుడు పడడం లేదు. మండల వ్యాప్తంగా తమ మద్దతుదారులతో వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ కింద నుండి పోయి సైకిల్ ఎక్కబోతున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో ఓ సీనియర్ నేత ఇప్పటికే పార్టీకి ఎమ్మెల్యేకి దూరం అవ్వటం, ఆ కుటుంబం సుమారు 30 సంవత్సరముల నుండి చెన్నూరు మేజర్ పంచాయతీలో పాగా వేసి ఉన్న కుటుంబమే. అలాగే మరో సీనియర్ నేత రెండు పర్యాయాలుగా మండల స్థాయి పదవులు పొంది మండలంలో ఆధిపత్యం కొనసాగించినవారే. ఈ కుటుంబంలో ఇప్పటికీ కొన్ని పదవులు పార్టీ ఇచ్చినప్పటికీ తగిన ప్రాధాన్యత లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వచ్చే ఎన్నికల్లో తామంటె ఏమిటో చూపించాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు తెలుస్తోంది. అది కూడా నియోజకవర్గ వ్యాప్తంగా తన మంది మార్బలంతో ఒక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే మేజర్ పంచాయతీలో అర్థ భాగంగా చెప్పుకునే ఓ ప్రాంతాన్ని ఎన్నో ఏళ్లుగా శాసిస్తూ తన గుప్పిట్లో పెట్టుకొని, ఓ పర్యాయం అత్యధిక మెజార్టీతో పంచాయతీని కైవసం చేసుకున్న ఆ సీనియర్ నేత కూడా అధికార పార్టీపై నాలుగు సంవత్సరాలుగా గళం విప్పుతూనే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గత పదేళ్లుగా పార్టీ కోసం పనిచేసి ఎమ్మెల్యే గెలుపుకు రెండు పర్యాయాలు కృషి చేసినప్పటికీ తనకు న్యాయం జరగలేదంటూ, ప్రాధాన్యత ఇవ్వడం లేదంటు అసహనం వ్యక్తం చేస్తూ, అధికారం ఉండి కూడా తమకు ఉన్న ఒక్క సొంత పనిని కూడా చేపించుకోలేని స్థితిలో ఉన్నట్లు తన ముఖ్య నేతలు చెప్పుకుంటున్నారు. ఇప్పుడు ఆ నాయకుడు కూడా తన మంది మార్బలంతో ప్రతిపక్ష పార్టీ వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. వీటితో పాటు మండలంలోని మరికొన్ని గ్రామ పంచాయతీలలో అధికార పార్టీకి చెందిన సీనియర్ నేతలు, సర్పంచులు కూడా అదే బాటలో నడుస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అదే జరిగినట్లయితే మండలంలో అధికార పార్టీ గల్లంతవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రతిపక్ష పార్టీ అయినా తెలుగుదేశంకు పూర్వవైభవంతో పాటు, అత్యధిక మెజార్టీ సాధించగలదు అని పలువురు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా





రాష్ట్రానికి ద్రోహం చేసిన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం

విశాలాంధ్ర-మదనపల్లి: ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా రాష్ట్ర విభజన హామీలు అమలు పోలవరం ప్రాజెక్టుకు నిధులు రాజధాని నిర్మాణం రైల్వే జోన్ వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ దరితర హామీలు అమలు చేయకుండా ఆంధ్రకు ద్రోహం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని సిపిఐ సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు ఆదివారం బి కొత్తకోట లోని జ్యోతి చౌక్ లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన అన్నమయ్య జిల్లా సిపిఐ సిపిఎం కార్యదర్శులు పి ఎల్ నరసింహులు శ్రీనివాసులు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కృష్ణప్పలు మాట్లాడుతూ రాష్ట్రానికి ఆయు పట్టు లాంటి విశాఖ ఉక్కును ఆదానికో జిందాల్కో మరో కార్పో రేటుకు రాబందుకో కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంటే జగన్ ప్రభుత్వం వ్యతిరేకిం చకుండా మింద కుండిపోవడం చాలా శోచనీయమన్నారు. నిరుద్యో గులకు ఉపాధి లేదని విద్య వైద్యం అత్యంత ఖరీదు అయిపోయి వ్యాపారంగా మారిపోయిందని మహిళపై అత్యాచారాలు రైతులకు పండించిన పంటలు గిట్టుబాటు ధర లేవని ఆవేదన చెందారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వాన్ని నిలదీయ లేక నిస్సహాయ స్థితిలో పడి పోయిందన్నారు ఇలాంటి ప్రభుత్వాలను ప్రజలు ఆలోచించి ముందుకు రావాలని ఇరు ప్రభుత్వాలను గద్దె దింపాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎస్ బషీర్ ఖాన్ సాంబశివ నాయకులు సలీం భాష అలీ హెచ్ సెమీవుల్లా ఎస్ శెట్టి ఈ నారాయణస్వామి ఎస్ జవహర్ బాబు బాలకృష్ణ కె రమేష్ రెడ్డి మంజునాథ్ గంగులప్ప బాబు రియాజ్ తదితరులు పాల్గొన్నారు

పీలేరులో చోరీ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో చోరీ జరిగింది. ఎస్సై నరసింహుడు కథనం మేరకు వివరాలు.. పట్టణం లోని కావలిపల్లెలో నివాస ముంటున్న హబీబ్ బాషా కుటుంబ సభ్యులు శనివారం రంజాన్ పర్వదినాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. రాత్రి అయ్యాకా కుటుంబ సభ్యులు భోజనాలు తినేసి కొందరు వరండాలో, మరికొందరు ఇంట్లో నిద్రకు ఉపక్రమించారు. ఇదే అదునుగా భావించిన దుండగులు ఇంట్లోకి చొరబడి బీరువా తలుపులు పగలగొట్టారు. అందులోని రూ. లక్ష నగదు, 5 తులాల బంగారు ఆభరణాలను తస్కరించారు. ఆదివారం ఉదయం నిద్రలేచిన ఇంటి యజమానులు బీరువాను చూసి చోరీ జరిగిందని భావించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను నమోదు చేసుకుని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నామని ఎస్సై వివరించారు.

ప్రవేశ పరీక్షకు 95 మంది విద్యార్థులు హాజరు

విశాలాంధ్ర- రామాపురం : మండల పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాలలో ఆదివారం జరిగిన 5వ తరగతి. ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్షలకు 188 మంది విద్యార్థులకు గాను 95 మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రిన్సిపాల్ చిట్టిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ తరగతిలో ప్రవేశానికి 101 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 39 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారని అన్నారు. అలాగే మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ కు 87 మంది విద్యార్థులు ప్రవేశానికి దరఖా చేసుకోగా 56 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారని ఆయన అన్నారు. తరగతికి 80 సీట్లు ఉంటాయని అందులో ఎస్సీ కి 58. ఎస్టీకి 5. బీసీకి 4. ఆది ఆంధ్ర క్రిస్టియన్ కు 12 ఓసికి 1 చొప్పున సీట్లు ఉంటాయని ఆయన అన్నారు. అలాగే మొదటి సంవత్సరం ఇంటర్మీ డియట్ కూడా ఈ ప్రకారమే రిజర్వేషన్ ఉంటాయని ఆయన అన్నారు కళాశాలలో ప్రవేశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ పరీక్షలకు అడ్వైజర్ పద్మావతి. ఎంఈఓ రామకృష్ణుడు. పరీక్షలను పర్యవేక్షించారు.

విందులో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి గ్రామం దేవ రాయ నల్ల గంగమ్మ ఆలయం వద్ద చిన్నమండెం మండలం దేవగుడిపల్లి గ్రామం కురవపల్లి కి చెందిన గుర్రంకొండ కరుణాకర్ ఇచ్చిన విందులో మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అమ్మవారి జీవిత చరిత్రను వివరించారు.

సౌమ్యనాధుని సన్నిధిలో విజయనగరం జిల్లా జడ్జి



విశాలాంధ్ర- నందలూరు: జిల్లాలో చారిత్రాత్మక సుప్రసిద్ధ దేవాలయమైన నందలూరులోని శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయాన్ని ఆదివారము విజయనగరం జిల్లా జడ్జి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. నందలూరు జూనియర్స్ సివిల్ జడ్జ్ కే. లతా ఆధ్వర్యంలో ఆలయ పూజారులు స్వాగతం పలి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత గు రించి, స్వామి వారి చరిత్ర గురించి తెలియజేసి, ఆలయ మర్యాదలతో శాలువా, పూలమాలతో సత్కరిం చారు.

వీరభద్రాలయంలో బసవేశ్వరస్వామికి గురుపూజ

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం యం దు బసవ జయం తి సందర్భంగా జగద్గురు బసవే శ్వర స్వామికి గురుపూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డివి రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పొలం రెడ్డి దశరథ రామిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్, నాగభూషణం, సురేష్, ఆలయ అర్చక స్వాములు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

చంద్రబాబుపై దాడిని ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై దాడికి యత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రణాళిక ప్రకారమే చంద్రబాబుపై దాడి చేశారని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్, మాజీ ఎంఎల్ఎ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వేళ ఆంధ్రప్రదేశ్లో పరిపాలన ఏ విధంగా సాగుతుందో అర్థం కాని పరిస్థితి అని చంద్రబాబు పై ఎర్రగొండపాలెం పర్యటనలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు సాక్షాత్తూ మంత్రి ఏ విధంగా అడ్డంకులు సృష్టించడం, రాళ్ల దాడి చేయడం పోలీసులు దానికి ప్రోత్సాహం అందించడం ఈ రాష్ట్రంలో ఆటవిక రాజ్యమేలుతోందనడానికి ఇదే నిదర్శనమన్నారు. సాక్షాత్తూ రాష్ట్ర మంతి అందులో ఒక మాజీ ఐఆర్ఎస్ అధికారి చదువుకున్న వ్యక్తి ఈ విధంగా అజ్ఞానంతో ప్రవర్తించడం చాలా దుర్మార్గమన్నారు. ఒక మంత్రి రోడ్డుపైన బైఠాయించడం చొక్కా విప్పి సవాల్ విసరడం ఏ విధమైన సంకేతాలు ఇస్తున్నాయనేది ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. కొంత మంది పోలీసు అధికారులు నిజాయితీతో పనిచేస్తున్నా కొంత మంది పోలీస్ అధికారులు తొత్తులుగా పనిచేయడం చూస్తున్నామన్నారు. దీనిని ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఖాదర్వలి, రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షులు సుబ్బయ్యనాయుడు, రూరల్ టీడీపీ అధ్యక్షులు మురికినాటి వేంకట సుబ్బారెడ్డి, సంబేపల్లె మండల అధ్యక్షులు రెడ్డయ్యయాదవ్, రాజంపేట పార్లమెంటరీ ప్రచార కార్యదర్శి మహబూబ్లీఖాన్, క్లస్టర్ ఇంచార్జ్ సత్యారెడ్డి, సీనియర్ నాయకుడు శ్రీనివాస్నాయుడు. నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బడుగు వాసుదేవుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర- మదనపల్లి రురల్.: బలిజ కులస్థులు పాతికేళ్లుగా ఎదురుచూస్తున్న కల సాకారం కానున్నదని, 25 ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలుకుతూ, బలిజల మనోభావాలకు ప్రాధాన్యత ఇస్తూ మదనపల్లె పట్టణ నడిబొడ్డున మల్లికార్జున సర్కిల్ లో సోమవారం శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఆవిష్కరణ జరగనుందని బలిజ సేవా సమితి అధ్యక్షులు బిపిఎల్ విజయ కుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్, బలిజ సేవా సమితి నాయకులు జింక వెంకట చలపతి, జంగాల శివరామ్ రాయల్, విజయభాస్కర్ వెల్లడించారు. ఆదివారం బలిజ సేవా సమితి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవం వివరాలను వెల్లడిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ చరిత్రలో మైలురాయిగా నిలిచే ప్రతిష్టాత్మక ఆవిష్కరణ మహెూత్సవానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యేలు నవాజ్ బాషా, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, టీటీడీ బోర్డ్ మెంబర్ పోకలఅశోక్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని వివరించారు. ఆవిష్కరణ తర్వాత శ్రీకృష్ణదేవరాయ సర్కిల్గా నామకరణం చేస్తామని ఎంపీ, ఎమ్మెల్యే హామీ ఇవ్వడం ఆనందంగా ఉందని, బలిజల కు ఏ కష్టం వచ్చినా ప్రతి విషయంలోనూ అండగా నిలుస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ బాషా లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం నుండి మల్లికార్జున సర్కిల్ శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ గా పిలువబడుతుందని వివరించారు.

ఉల్లగట్టుపోడు పంచాయితీలో నువ్వే మా నమ్మకం జగన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం ఉల్లగట్టుపోడు గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల లో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఆదివారం సచివాలయ కన్వీనర్ దమ్ము రఘు అద్వర్యం లో నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకు వచ్చారు.ఇంటింటికి వెళ్లి గోడలకు తలుపులకు స్టిక్కర్లు అతికించారు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ప్రతి కుటుంబం వైసిపి ప్రభుత్వం ద్వారా అభివృద్ధి పథకాలు పొందారన్నారు. జగన్ రుణం తీర్చుకోవాలని కోరారు. ప్రజా మద్దతు పుస్తకంలో తమ అభిప్రాయాలను నమోదు చేయించి రశీదు తీసుకున్నారు.

నేడు జరిగే ప్రచార బేరిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-సుండుపల్లె : దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన సిపిఐ-సిపిఎం ప్రచార బేరి కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు సుండుపల్లి పట్టణ కేంద్రంలో గోడపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ నాయక్, అఖిలభారత యువజన సమాఖ్య మండల అధ్యక్షులు అరుణ్లు మాట్లాడుతూ... సోమవారం ఉదయం సుండు పల్లి పట్టణంలోని కృష్ణానగర్ నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయం వరకు అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించబడును అని...ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బీజేపీని సాగనంపదం దేశాన్ని కాపాడుకుందాం అని ప్రచార బేరి జరుగుతోందని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. నన్ను నమ్మండి ఈ దేశానికి కాపలా దారుడిగా వుంటాను అని ఎన్నికలకు ముందు ప్రగల్బాలు పలికిన మోదీ అధికారాన్ని హస్తగతం చేసుకొన్న తర్వాత పేదల రక్తాన్ని పీల్చి కార్పోరేట్ గద్దలకు దోహదపడే విధంగా చట్టాలను చేస్తున్న జిత్తుల మారి మోడీని గద్దెదింపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే కాలంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగాన్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో.. అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు నాగేంద్ర నాయక్. నాయకులు కిషోర్, నవీన్, రాము, మహేష్ శివ లోకేష్ .తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకులు పీలేరు సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పంచాయతీ పరిధిలోని ఆయా వార్డులలో నీటి సమస్య, విద్యుత్, కాలువలు, మరమ్మతుకు గురైన బోరును మరమ్మత్తు చేయుట,ప్రజల శ్రేయస్సు మేరకు కొత్త బోర్లు మంజూరు చేయుట ప్రజా సమస్యల పట్ల అంకిత భావంతో మంత్రి పెద్దిరెడ్డి,యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి,ఏపీడిఎంసి చైర్మన్ హరీష్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తున్న ఏకైక ప్రజా సేవకుడు పీలేరు సర్పంచ్. ఈ నేపథ్యంలో ఈనెల 27న స్థానిక మార్కెట్ యార్డ్ నందు నూతనంగా ప్రమాణ స్వీకారం చేయుచున్న ఏఎంసీ చైర్మన్గా చంద్రగిరి ఎల్లయ్య, వైస్ చైర్మన్ రమేష్ రెడ్డిలతో పాటు మిగతా డైరెక్టర్ల దగ్గర ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఏపీ డీఎంసీ చైర్మన్ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారని సర్పంచ్ హబీబ్ భాష తెలిపారు.అలాగే సుదీర్ఘకాలంగా మంచి నీటి సౌకర్యం కోసం తహతహలాడుతున్న కోటపల్లె ప్రాంతంలో నూతన బోరును వేసి తాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగిందని అన్నారు.సర్పంచ్ హబీబ్ భాషా తో పాటు పంచాయతీ ఈవో రెడ్డి ప్రసాద్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ రవికుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-గాలివీడు: క్రీడలతోనే శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని ఏపీ రెడ్డి సంఘం అధ్యక్షులు కసిరెడ్డి వెంకట శివారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలం లోని గోరాన్ చెరువు గ్రామం వడిశలంక పల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేత ఎమ్ ఐ వెంకి జట్టుకు రూ.50000 మొదటి బహుమతి,రన్నర్స్ జట్టు వనిత మార్ట్ టీమ్ కు రూ.30000 నగదు బహుమతులను కసిరెడ్డి శివారెడ్డి చేతులమీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారు లకు భోజన వసతిని వైకాపా మండల యూత్ నాయకులు వెంకట్రా మిరెడ్డి అందజేశారు.ఈకార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం పాతరాయచోటికి చెందిన మండ్ల మహేష్ తమ్ముడు నరేష్ కుమార్తె కేశఖండన కార్యక్రమంలో మాజీ టీటీడీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో భాగంగా పుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేసి అనంతరం జరిగిన విందు కార్యక్రమంలో ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన మహాభారతి యజ్ఞం

విశాలాంధ్ర-రామాపురం : మండల కేంద్రం లోని రామాపురం నందు ఆదివారం మహాభారత యజ్ఞం ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి లక్కిరెడ్డిపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి. నల్లగుట్ట పల్లి గ్రామ సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి. సింగిల్ విండో అధ్యక్షుడు ఏ పెద్దిరెడ్డి. ప్రసాద్ రెడ్డి. భవన వెంకట్రామిరెడ్డి. తదితరులు హాజరయ్యారు. ఆదివారంతో ప్రారంభమైన సర్ప యోగం వ్యాస జననం గురించి హరిదాసు శ్రీమతి జి ఎన్ కె సీతాలక్ష్మి మహాభారత యజ్ఞం కథను వివరించారు. రాత్రి శ్రీ వెంకటేశ్వర నాటికలమండలి మేనేజర్ కొట్టి మల్లికార్జున నాయుడు వారిచే నాటక ప్రదర్శనలు ప్రదర్శిస్తారన్నారు. ఈ సందర్భంగా మహా భారత యజ్ఞం కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం నుంచి మే నెల 10వ తేదీ వరకు రామాపురంలో మహాభారత యజ్ఞంలో భాగంగా రోజువారీగా హరిదాసు హరికథ రూపంలో ప్రజలకు ప్రదర్శిస్తారన్నారు. అలాగే రాత్రిపూట నాట్య కళామండలి ద్వారా ప్రదర్శిస్తారన్నారు. ఈనెల 25 నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం హరికథకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమాలకు మండల ప్రజలే కాకుండా ఇతర మండల నుంచి ప్రజలు మహాభారత యజ్ఞంను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు. ప్రజలు హాజరయ్యారు.

మాజీ సర్పంచ్కు ఎమ్మెల్యే చింతల, హరీష్ రెడ్డి నివాళి

విశాలాంధ్ర - పీలేరు : వాల్మీకిపురం మండలం గండబోయినపల్లె మాజీ సర్పంచ్ ఒనుగు మోహన్ రెడ్డి మృతదేహానికి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి నివాళులర్పించారు.మృతుడి స్వస్థలమైన గండబోయినపల్లి పంచాయతీ కొత్త కురవపల్లెకు చేరుకొని మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. సర్పంచ్ గా ఆయన అటు ప్రజలకు, ఇటు పార్టీకి విశేష సేవలు అందించారని, మోహన్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. అలాగే వారి కుమారులు రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కిట్ట, ఖాసీం సాబ్, మౌల, నవాజ్, సదామ్, ముబారక్, రాజన్న, శీనా పాల్గొన్నారు.

వైభవంగా మాతమ్మ తిరుణాల

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని అలకాన్ చెరువు హరిజన వాడలో చాందినీ బండ్ల ఊరేగింపు మధ్య మాతమ్మ తిరుణాల మహెూత్సవం ఘనంగా నిర్వహిం చారు.ఆదివారం పెద్దఎత్తున చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బోనాలు సమర్పించి సాంప్రదాయ పద్ధతిలో మొక్కులు చెల్లించుకున్నారు.అత్యంత శోభాయమానంగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యంతో తన్మయత్వానికి లోనయ్యారు. ఈకార్యక్రమంలో గాలివీడు ఆలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

టీడీపీ యాప్ టెక్నాలజీపై అవగాహన పెరగాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కమిటీ ప్రవేశ పెట్టిన టిడిపి యాప్, మై టిడిపి బాట్ యాప్ టెక్నాలజీపై క్లస్టర్ ఇంచార్జీ లు, యూనిట్ ఇంచార్జి లు,బూత్ ఇంచార్జి లు అవగాహన పెంచుకోవాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు పేర్కొన్నారు.ఆదివారం ఇంచార్జి అధ్యక్షతన, రాష్ట్ర ఐటిడిపి కమిటి అద్వర్యంలో తేజ కళ్యాణ్ మండపంలో జరిగిన నియోజకవర్గ స్థాయి ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి యాప్ ప్రతి కార్యకర్త ఇన్ స్టాల్ చేసుకోవాలన్నారు.యాప్ ఇన్ స్టాల్ చేసుకోవడం వలన జాతీయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు టిడిపి అభివృద్ధి పై చేపట్టే కొత్త కొత్త విషయాలు సెకండ్ లో తెలిసిపోతుందన్నారు.అరాచక ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలను,దాడులను,హత్యలను ఎలా ఎదుర్కోవాలి,ఎలా తిప్పికొట్టాలి అనే సమగ్ర సమాచారం లభిస్తుందన్నారు. ముఖ్యంగా ఓటర్ వెరిఫికేషన్ వెంటనే చేపట్టాలన్నారు.నిర్లక్షం చేయరాదన్నారు.నిర్లక్షం చేస్తే నష్ట పోతామన్నారు. రాష్ట్ర కమిటి ఆదేశాలకు కట్టుబడి పని చేయాలన్నారు. వైకాపా అరాచక విమర్శలపై ఎప్పటికప్పుడు ప్రతి విమర్శలు సంధించాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని తరిమికొడదాం

విశాలాంధ్ర-చిట్వేలి : దేశంలో ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద పాలనను కొనసాగిస్తున్న బిజెపి ని దేశము నుండి తరిమికొట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పందికాళ్ళ మణి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కేశం ప్రసాద్,సిపిఐ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి సామా గంగయ్య అన్నారు. సిపిఎం, సిపిఐ, రాష్ట్ర వామపక్షాలు ఇచ్చి న పిలుపులో భాగంగా మండలం లోని ఎస్సీ.ఎస్టి కాలనీలలో పలు గ్రామాలలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు వరగబెట్టింది ఏమీ లేదని హిందూ మతాన్ని ముందు పెట్టుకుని రాజకీయ ప్రయోజనం పొందుతున్నా రని బిజెపి ప్రభుత్వం దేశ ప్రగతికే ప్రమాదకరమని ఈ దేశంలో ఉన్న ప్రజాతంత్ర పార్టీలు, లౌకిక వాదులు, వామపక్ష పార్టీలు కలిసి బిజెపి ప్రభుత్వాన్ని అధికారం నుండి తప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డయ్య, శంకరయ్య, పాపయ్య, చిన్న పాల్గొన్నారు.

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మానవతా నెలవారీ సమావేశంలో చైర్మన్ బాలసుబ్రమణ్యం, జిల్లా అధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మానవతా సేవలు వివరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు వై. ప్రసాద్యాదవ్, చైర్మన్, కార్యదర్శి బాలాజిరెడ్డి, జిల్లా నాయకులు ఎస్. నరసింహరెడ్డి, టి.రవీంద్ర, కోశాధికారి శివయ్య, కార్యవర్గం డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, చైర్మన్ మాట్లాడుతూ మానవతా లక్కిరెడ్డిపల్లి మానవతా శాఖ అనేక సేవా కార్యక్రమాలు ఉచిత బాడీ ఫ్రిజర్, శాంతిరథం, రాయచోటి వారి సహాయంతో అబులెన్సు, ప్రతిభ కలిగిన విద్యార్థులకు రూ.25,000 ఇవ్వడమే కాక ప్రజలకు అనేక సేవలు అందిస్తుందని వ్యవస్థాపకులు యన్. రామచంద్రరెడ్డి ఆశయాలను మానవతా కుటుంబ సభ్యులు అందరు కలిసి కృషి చేసి మానవతాసేవా సంస్థ అభివృద్ధికి సహాయ సహాకారం అందించాలన్నారు. మానవతా డైరీలో మానవతా ఆశయాలు, సేవకార్యక్రమాలు, తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్లోని అన్ని శాఖల వివరాలు ముఖ్యమైన సభ్యులు ఫోన్ నంబర్లు ఇవ్వడం జరిగింది. త్వరలో దాతల సహాకారంతో నాలుగు ఫ్రిజర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులను వై. భాస్కర్, హాస్పిటల్ డెవలప్మెంట్ చైర్మన్, బి. కృష్ణమూర్తి సీనియర్ ఫార్మసిస్ట్ వారిని మానవతాకు పరిచేయం చేస్తూ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వై ప్రసాద్యాదవ్, చైర్మన్ బాలసుబ్రహ్మణ్యం, సెక్రటరీ బాలాజీ రెడ్డి, కోశాధికారి ఆరె. శివయ్య, జిల్లా డైరెక్టర్స్ సామాల నరసింహారెడ్డి, టి.రవీంద్ర, వి.రాజారెడ్డి, రమణారావు, ఏ.సుబ్బారెడ్డి, రక్తనిధి పక్కీరయ్య, ఎ.రామచంద్ర, బాబు, శ్రీరాములు, పాల్గొన్నారు.

అందుబాటులో లేని 108 వాహనం

పట్టించుకోని అధికారులు- ఇప్పటికే రెండు మరణాలు

విశాలాంధ్ర -రామసముద్రం: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి మండలానికి 108 వాహనాన్ని ఏర్పాటు చేసింది అయితే గడచిన ఐదు నెలల నుండి రామసముద్రం మండలంలో 108 వాహనం అందుబాటులో లేకపోవడం గమనార్హం. అటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు 108 వాహనంపై పట్టించుకోకపోవడం దురదృష్టకరమని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అత్యవసర వాహనం అందుబాటులో లేక రెండు మరణాలు నమోదయ్యాయి ప్రత్యేకించి రామసముద్రం మండలం పై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వివక్ష చూపుతున్నారని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఎక్కడ లేని విధంగా ఒక్క రామసముద్రం మండలానికి చెందిన 108 వాహనాన్ని మాత్రమే జిల్లా ప్రభుత్వ వైద్యశాలైన మదనపల్లెలో ఏర్పాటు చేసుకోవడం దురదృష్టకరం. మదనపల్లి డివిజన్లో ఎన్ని మండలాలు ఉన్న ఒక్క రామసముద్రం మండలం సంబంధించిన అత్యవసర వాహనాన్ని ప్రజలకు అందుబాటులో లేకుండా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. నెలకు 120 నుండి 130 వరకు అత్యవసర కేసులు వాహనంలో క్షేత్రగాతులను తరలిస్తున్నారు. ఇప్పుడు మదనపల్లి నుండి సంఘట నా స్థలానికి వచ్చేలోపే ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతోంది మదనపల్లి నుండి మండల కేంద్రానికి రావాలంటే కనీసం 50 నిమిషాలకు పైగా సమయం పడుతుంది దీంతో విధిలేక బాధితులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో సామాన్య పేద కుటుం బాలకు అత్యవసర సేవలు అందించాలని సంకల్పం తో వాహనాలు ఏర్పాటు చేసింది. క్షేత్రస్థాయిలో కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆశయం నీరుగారి పోతోంది . ఇప్పటికైనా అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీష స్పందించి యధావిధిగా రామసముద్రం మండలానికి 108 వాహనం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సజావుగా ముగిసిన ఐదవతరగతి,ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షలు

విశాలాంధ్ర-పీలేరు: అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రవేశిక పరీక్షలు సజావుగా, పకడ్బందీగా పూర్తయ్యాయని చీఫ్ సూపరెండెట్ అధికారిని బీ.వీ.శ్రీలత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాటలాడుతు (బి .అర్ .అంబేద్కర్ గురుకుల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్) గురుకులంలో ప్రవేశానికిగాను ఐదవతరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షలను పీలేరు చిత్తూరు రోడ్ లోవున్న అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో సజావుగా నిర్వహించారు. ఐదవతరగతి ఉదయం 10గంటలనుండి మధ్యాహ్నం 12గంటలవరకు, ఇంటర్మీడియట్ మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4.30 వరకు జరిగాయి. ఈ పరీక్షలకు అబ్జర్వర్ గా మండల విద్యాశాఖాధికారి యం బాలాజీనాయక్ , చీఫ్ సూపరెండెట్ అధికారిగా బీ.వీ.శ్రీలత , డిపార్ట్ మెంటల్ అధికారిగా యం వసుంధరాదేవి ఆధ్వర్యంలో పరీక్షలను నిర్వహించడం జరిగింది . 5 వతరగతి లో మొత్తం 226 మందికి 159 మంది హాజరయ్యారు. మరియు ఇంటర్మీడియట్ లో 116 మందికి 97 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరు పీలేరు పరిసర ప్రాంతాల్లోని వివిధ మండలాలనుంచి హాజరయ్యారు.అబ్జర్వర్ గా మండల విద్యాశాఖాధికారి ఈపరీక్షా కేంద్రమును సందర్శించి విద్యార్థులు పరీక్ష వ్రాయుటకు ఎలాంటి ఇబ్బందిలేకుండా ఏర్పాటుచేసిన సదుపాయాలన్నింటిని పరిశీలించారు. వీరి వెంట సీ.ఆర్.పీ మురళీధర్ రాజు పాల్గొన్నారు.

ఆయన జీవితం ప్రజాసేవకే అంకితం

- వైద్య రంగంలో విశేష సేవలు
- విద్యార్థి దశలో ఐదు స్వర్ణ పథకాలు
- పట్టుదల, కృషి ఉంటే ఏదైనా సాధ్యమే
- 'విశాలాంధ్ర'తో ప్రముఖ సీనియర్ వైద్యులు బలరామరాజు
- పేదల డాక్టర్‌గా ప్రసిద్ధి
- నాన్నే స్ఫూర్తి ప్రదాత
- వైద్య వృత్తికే వన్నెతెచ్చినరారాజు.. బలరామరాజు

విశాలాంధ్ర -రాజంపేట: కృషి ఉంటే మనుషులు రుషులవుతారు.. మహా రుషులవుతారు అన్నది అక్షర సత్యం. గ్రామీణ ప్రాంతంలోని ఓ సామాన్య వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ఓ వ్యక్తి తన పన్నెండవయ్యేటనే ప్రజా సేవ చేయాలనే లక్ష్యం తో చిన్నప్పటినుండి కష్టపడి స్వయం కృషితో అనుకున్నది సాధించాడు. తన రెండేళ్ల వయసులోనే నవ మోసాలు మోసి జన్మనిచ్చిన తల్లి తిరిగిరాని లోకాలకు వెళ్లినప్పటికీ, అన్నీ తానై నాన్నే స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడు. చదువుకు పేదరికం అడ్డురాదు అనే సూక్తిని నిజం చేశాడు. క్రమశిక్షణ, పట్టుదలతో తను ఎంచుకున్న మార్గంలో స్నేహితుల, బంధువుల నుండి అవమానాలు, అవరోధాలు ఎన్నో ఎదురైనప్పటికీ అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. జన్మనిచ్చిన సొంతూరి రుణం తీర్చుకోవాలనే లక్ష్యంతో ఓవైపు వైద్యుడిగా.. మరోవైపు సామాజిక నేతగా తనదైన శైలిలో ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నాడు. ఇంతకీ ఆయన ఎవరు అనుకుంటున్నారా.. ఎవరి అస్తవాసి తగిలితే దీర్ఘకాలికంగా ఉన్న జబ్బులు మటుమాయం అవుతాయో ఆయనే ప్రముఖ సీనియర్ వైద్యులు సోమల రాజు బలరామరాజు అని చెప్పడంలో సందేహం లేదు. ఉమ్మడి కడప జిల్లాలో ఈయన పేరు తెలియని వారు ఉండరు. ప్రముఖ వైద్యుడిగా పేరు పఖ్యాతలు కలిగిన సుపరిచితుడు. రాజంపేట నియోజకవర్గ కేంద్రంలోని సుండుపల్లి మండలంలోని చంద్రాజు గారి పల్లెలో సోమరాజు చెంగల్ రాజు,శ్రీమతి మంగమ్మ గార్లకు సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన నేడు అత్యున్నతమైన స్థాయికి ఎదిగాడు. తను ఈ స్థాయికి రావడానికి నాన్నే స్ఫూర్తి ప్రదాత అన్నారు. ఎన్ని జన్మలెత్తినా ఆయన రుణం తీర్చుకోలేనిదన్నారు. కొడుకు భవిష్యత్తు కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహనీయుడు సోమల రాజు వెంగల్ రాజు అన్నారు. ఆదివారం విశాలాంధ్రతో ప్రముఖ సీనియర్ వైద్యులు బలరామరాజు ముఖాముఖి కార్యక్రమం ద్వారా పలు విషయాలను వెల్లడించారు.

గ్రామీణ ప్రాంతంలో మెరిసిన ఆణిముత్యం: పువ్వు పుట్టగానే పరమళిస్తుంది అన్నట్లుగా గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆయన 1953 నవంబర్ 25 న చెంగల్ రాజు, మంగమ్మ దంపతులకు అన్నమయ్య జిల్లా, టి.సుండుపల్లి మండలం, చంద్రారాజు గారి పల్లెలో జన్మించారు. సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన మారుమూల ప్రాంతమైన రాచపల్లిలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యనభ్యసించారు. ప్రాథమిక విద్యాభ్యాసం దశ నుంచే ప్రతిభాశాలిగా గుర్తింపు పొంది పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచేవారు. అనంతరం కర్నూల్ మెడికల్ కళాశాలలో సీనియర్స్ ఇచ్చిన పుస్తకాలతో, ప్రభుత్వం అందజేసిన రెండు వేలు ఉపకార వేతనముతో ఎంబీబీఎస్, ఎమ్మెస్ చేశారు. 1972-81 లో ఎస్.వి వైద్య కళాశాలలో శస్త్ర చికిత్స విభాగంలో శిక్షణ పొందారు. విద్యార్థి దశలో ఆయన వివిధ విభాగాలలో ఐదు స్వర్ణ పతకాలు సాధించి నిరూపమాన ప్రతిభా పాటవాలతో ఆదర్శంగా నిలిచారు.

ప్రభుత్వ వైద్యులుగా : 1982 నుంచి దేవపట్ల పిహెచ్‌సి, రాయచోటి కమ్యూనిటీ ఆసుపత్రి లో తొమ్మిది సంవత్సరాల పాటు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించారు. ఐదు వేలకు పైగా ట్యూబెక్టమీలు విజయవంతంగా నిర్వహించి ఆసక్తికరమైన కేసులను ప్రచురించినందుకు కమిషనర్ ఏ.పీ వి.వి.పి నుండి ప్రశంసలు పొందారు.

బోధనా రంగంలో: 1991 మార్చి లో తిరుపతి నగరం లోని ఎస్వీ వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా 2005లో ప్రొఫెసర్ గా, 2010 లో ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించి తనదైన ముద్ర వేసు కున్నారు. ఎం.జి.ఆర్ లో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కు ఎగ్జామినర్ గా నియ మించ బడ్డారు. ఎన్టీఆర్ యూనివర్సిటీ, యూనివర్సి టీ ఆఫ్ సైన్సెస్, మణిపాల్ యూనివర్సిటీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, పాండిచ్చేరి యూనివర్సిటీలలోనూ సేవలందించారు. ఆయన తన బోధనా కాలంలో ఉత్తమ అధ్యా పకులలో ఒకరిగా ప్రశంసలు పొందడమే గాక., అనేకమంది విద్యార్థులను పోస్ట్ గ్రాడ్యుయేట్ల గాను, ఉత్తమ సర్జన్లు గాను తీర్చిదిద్దారు.

ఉత్తమ సేవలకు ఎన్నో అవార్డులు: వైద్య రంగంలో ఆయన చేసిన సేవలకు ఎన్నో అవార్డులు అందుకున్నారు.2003-04 సంవత్సరంలో ప్యానెల్ హెడ్ సెలక్షన్ కమిటీచే గ్యాస్ట్రోఎంటరాలజీ ఎక్సలెన్సీ అవార్డును డాక్టర్ అనిల్ అరోరా చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే ఇంటర్నేషనల్ పబ్లిషింగ్ హౌస్ ద్వారా 2003లో భారత ఉత్తమ పౌరుడిగా అవార్డు పొందారు. 2005లో కడపోత్సవాల సందర్భంగా గ్రామీణ ప్రజలకు సేవలందించినందుకు అప్పటి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గౌరవ సన్మానాన్ని అందుకున్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ నేషనల్ కాన్ఫరెన్స్-2010, ఢిల్లీలో ఎఫ్ ఎ ఐ ఎస్ ను ప్రదానం చేయడం ద్వారా ఏఎస్ఐ చే గౌరవ వందనం అందుకున్నారు.తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి బాధ్యత వహించి అన్ని రంగాల ప్రజల నుండి ప్రశంసలు పొందారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా 2013 జనవరి 26న ప్రిన్సిపల్ ఎస్ వి ఎం సి ద్వారా విద్యార్థులకు బోధించడం మరియు సర్జరీ విభాగం అభివృద్ధిలో అందించిన సేవలకు సత్కరించారు. 2012-13 సంవత్సరంలో ఐఎంఏ తిరుపతి శాఖకు అధ్యక్షుడిగా పనిచేశారు.2014-2015 సంవత్సరానికి ఏపీ రాష్ట్రానికి ఏ ఎస్ ఐ చైర్మన్‌గా పనిచేశారు.చిత్తూరు 2020 - 2022 ఏపీ అధ్యక్షుడిగా పనిచేశారు.2014-15 సంవత్సరానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరుపతి శాఖ ద్వారా ప్రతిష్టాత్మకమైన "డా.'సునీత సుబ్రహ్మణ్యం పురస్కారాన్ని అందుకున్నారు. ఇలా ఎన్నో అవార్డులను అందుకుని ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ: ఒకవైపు పేదలకు వైద్యుడిగా కార్పొరేట్ స్థాయి సేవలు అందిస్తూనే.. మరోవైపు సామాజిక సేవా కార్యక్రమంలోనూ ముందంజలో ఉన్నారు. కడపలో ఉన్నటువంటి ఆర్తి అనాధ వసతి గృహంలో ఉన్నటువంటి పేద పిల్లలకు ఆహారం, విద్య కోసం సహాయ సహకారాలు అందించడం. మరోవైపు టీటీడీ, ఇస్కాన్ దేవాలయాలకు అన్నదాన పథకాలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలో లయన్స్ కంటి ఆసుపత్రికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జన్మనిచ్చిన సొంతూరి రుణం తీర్చుకునేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా ఉచిత వైద్య శిబిరాలు ద్వారా పేదలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా స్వస్థలంలో నిర్మించిన సబ్ సెంటర్ హాస్పిటల్ భవనానికి చంద్రాజు గారి పల్లె లో ఉన్నటువంటి సొంత స్థలాన్ని విరాళంగా అందజేశారు. తాను చదువుకున్న జీకే రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కూడా మినరల్ వాటర్ ప్లాంట్ అందజేశారు. ప్రస్తుతం రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం తిరుపతి, రాయలసీమ అధ్యక్షులుగా ఎన్నికై క్షత్రియుల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్నారు.

వృత్తికే వన్నెతెచ్చిన రారాజు బలరామరాజు: ఆయన ఎంచుకున్న వృత్తిలో ఏనాడు వెనక్కి తిరిగి చూడలేదు. అతి తక్కువ ఖర్చుతో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తూనే తన స్వగ్రామంతో పాటు జిల్లాలోని మారుమూల గ్రామాలలో ఉచిత వైద్యం అందిస్తూ పేదల డాక్టర్ గా పేరు తెచ్చుకున్నారు. ఎన్నో అవార్డులు, రివార్డులు ఆయన పాదాక్రాంతం అయినప్పటికీ అహాన్ని దగ్గరికి రానివ్వకుండా ఎదిగిన కొద్దీ ఒదుగుతూ వృత్తికే వన్నెతెచ్చిన రారాజు బలరామరాజు అని అందరి నోటా ప్రశంసించబడుతున్నారు.

రాజమహేంద్రవరం సభ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సీపీఎస్ రద్దు చేయాలని, డీఏలు విడుదల చేయాలని, పీఆర్సీ ఒప్పందాలు అమలు చేయాలని, 1వ తేదీనే జీతాలు చెల్లించేటట్లు చట్టం చేయాలని తదితర డిమాండ్లతో కూడిన ఈ నెల 30న జరిగే రాజమహేంద్రవరం సభను విజయవంతం చేయాలని ఏపీజీఈఏ అధ్యక్షులు యర్రపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. ఆదివారం ఏపీజీఈఏ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 18న విజయవాడలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయరామేర జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యేటట్లు జిల్లా కార్యవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గురుప్రసాద్, జిల్లా కోశాధికారి సుధాకరరాజు, వైస్ ప్రెసిడెంట్లు రెడ్డినాయక్, ప్రవీణ్ కుమార్ రాజు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసులు, రాయచోటి తాలూకా అధ్యక్షుడు సాయికుమార్, కార్యదర్శి సుజిత్, లక్కి రెడ్డిపల్లె తాలూకా అధ్యక్షులు తిమ్మారెడ్డి, కార్యదర్శి దేవేంద్రరెడ్డి, మదనపల్లె తాలూకా అధ్యక్షులు నాగేంద్రబాబు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులునాయక్, సీహెచ్ అండ్ ఎంపీహెచ్‌ఈఓ జిల్లా అధ్యక్షులు క్రిష్ణయ్య, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు రాజా, హౌస్ బిల్డింగ్ సొసైటీ డైరెక్టర్ సిద్దయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి నిశ్చితార్థానికి వెళుతూ పరలోకాలకు..

- బైకును ఢీకొన్న టిప్పర్, ఒకే కుటుంబంలో ముగ్గురికి తీవ్ర గాయాలు
- కురబలకోట సిద్దే వాళ్ల పల్లిలో అలుముకున్న విషాదం

విశాలాంధ్ర-మదనపల్లి : పెళ్లి నిశ్చితార్థానికి వెళుతుండగా టిప్పర్ రూపంలో వచ్చిన మృత్యువు ఓ మహిళ ప్రాణాలను అర్ధంతరంగా బలి తీసుకుంది. అప్పటి దాకా భర్త పిల్లలు సంతోషంగా గడిపిన క్షణాలు ఆ కుటుంబంలో తీవ్ర విషాదంలోకి నెట్టేసాయి. కురబలకోట మండలం, బుదివేడు పంచాయతీ సిద్దే వాళ్ళ పల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి.. మదనపల్లిలో ఆదివారం జరిగిన విషాదకర ఘటనకు సంబంధించి రూరల్ పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి..కురబలకోట మండలం, ముదివేడు పంచాయితీ, సిద్ధోల్ల పల్లికి చెందిన సిద్దే చంద్రమోహన్ నాయుడు 41 అతని భార్య సిద్దే కాంతమ్మ 34, కుమారులు జనార్ధన్ నాయుడు 14 నరేష్ నాయుడు 12 లో కలిసి ఆదివారం మదనపల్లి బాబు కాలనీ లో ఉన్న అన్న చంద్రశేఖర్ నాయుడు ఇంటికి వచ్చారు. అతని వద్ద బైక్ తీసుకుని మదనపల్లి మండలం పాలికొండలో జరుగుతున్న బంధువుల పెళ్లి నిశ్చితార్థానికి బైకులో నలుగురు బయలు దేరారు. స్కూటర్ మార్గమధ్యంలోని తట్టి వారి పల్లి వద్దకు వెళ్లగానే ఎదురుగా వస్తున్న ఇసుక టిప్పర్ దంపతులు ప్రయాణిస్తున్న బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ నలుగురిని ఆటోలో స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగం వైద్యులు వారికి ప్రథమ చికిత్సలు అందించారు. అప్పటికే కోమాలో ఉన్న కాంతమ్మ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ముగ్గురికి వైద్యులు చికిత్సలు అందించడంతో వారికి ప్రాణాపాయం తప్పి కోలుకున్నారు.. కాగా కాంతమ్మ టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన వార్త తెలియగానే కురబలకోట సిద్దే వాళ్ల పల్లె, పాలెం కొండ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బంధువులు జిల్లా ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. పాలెం కొండ సిద్దయ్య వాళ్ళ పల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి. నిశ్చితార్థం రోజు చేదు జ్ఞాపకం మిగిలిపోయిందని కంటతడి పెట్టారు.. ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మహదేవ్ నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం కల్పించిన పక్కా గృహాలను సద్వినియోగం చేసుకోవాలి: తాహాశీల్దారు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పేదవారికి ఒక గూడు కల్పించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న లే అవుట్ కాలనీలలో అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి పూర్తి చేయడానికి కృషి చేయాలని తాహాశీల్దారు బి రామమోహన్ చూసిస్తూ కాలనీలను పర్యవేక్షిస్తున్నారు.అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష ఆదేశాల ప్రకారం లక్ష్యాన్ని పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు.ఎప్పుడైనా ఏక్షణంలో అయినా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపడతారన్నారు.ప్రభుత్వం కల్పించిన పక్కా గృహాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇటువంటి అవకాశం లభించిందని లబ్దిదారులలో చైతన్యం తీసుకువచ్చారు.అదికారులు అహర్నిశలు శ్రమించి పని చేసిన లబ్దిదారులు గుర్తించక పోవడం దారుణం.పక్కా గృహాల లబ్దిదారులను అధికారులు తమ సొంత బందువుల మాదిరిగా భావించి సహకరిస్తున్నా కూడా లబ్దిదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సెలవు రోజులను కూడా పట్టించుకోకుండా తాహాశీల్దారు జగనన్న లే అవుట్ కాలనీలను పర్యవేక్షిస్తున్నారు.ఎక్కువ సమయం కాలనీలకే కేటాయిస్తున్నారు.తాహాశీల్దారు పైన పని భారం పెరిగిపోయింది.అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తూ వస్తున్నారు. లక్ష్యసాధన దిశగా విదులు నిర్వహిస్తూ వస్తున్నారు.

సీనియర్ విలేకరిని పరామర్శించిన ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణానికి చెందిన సీనియర్స్ విలేకరి మేఘశ్యామ్ అనారోగ్యానికి గుర య్యారు. విషయం తెలుసుకున్న మాజీ టీటీడీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. పూర్తి స్థాయిలో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రసా దబాబు ఆకాంక్షించారు. ఆయన వెంట సుగవాసి శ్రీనివాసులు, మన్నే రు రామాంజనేయులు, మన్నూరు రాజశేఖర్, బడిశెట్టి రవి, సహదేవ, వాకా వాసు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- అగ్రవర్ణ పేద మహిళల నేస్తం వైయస్సార్ ఈ బీసీ నేస్తం
- జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం
- వేసవి వస్తుంది తాగునీటిపై అధికారులు దృష్టి పెట్టాలి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామం కడియాల వాండ్లపల్లి, కేకే హరిజనవాడ ,చిన్నబిడికి, బండకాడపల్లి, దివరాజు గారి పల్లి, దిగురాజుపల్లి హరిజనవాడ, మొరం వడ్డేపల్లి గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అగ్రవర్ణ పేద మహిళల కోసం జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ ఈ బీసీ నేస్తం పథకాన్ని తీసుకొచ్చారన్నారు. జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగుతుందన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయని గ్రామాలలో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీల పక్షాన నిలబడేది జగన్ ప్రభుత్వమేనన్నారు .చిన్న బిడికిలో దండు మారెమ్మ ఆలయంలో పూజల నిర్వహించారు. గిరిజనుల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు .చంద్రబాబు నాయుడు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారే గాని బడుగుల అభివృద్ధి కోసం ఏమాత్రం కృషి చేయలేదన్నారు. దిగువ రాజు గారి పల్లి కి చెందిన ఆంజనేయులు అనే వికలాంగుడు తనకు మూడు వేల రూపాయలు పెన్షన్ వస్తుందని 5000 రూపాయలు అందేలా చూడాలని ఎమ్మెల్యేని కోరగా వెంటనే స్పందించి 5000 రూపాయలు పింఛన్ వచ్చేలా చూడాలని అధికారులు ఆదేశించారు. ట్రై సైకిల్ త్వరలో అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఆవుల నాగ శ్రీలక్ష్మి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి ,జడ్పిటిసి కవిత ,గొర్ల రమేష్ రెడ్డి, లయన్ ఎర్రపు రెడ్డి బ్రహ్మానందరెడ్డి, ఉప మండల అధ్యక్షులు పొత్తుల రవీంద్రనాయుడు, సర్పంచులు ఉదయ్ కుమార్ రెడ్డి, వెంకట్ రమణ నాయక్ ,వైసీపీ నాయకులు వాయల్పాటి ఆనందకుమార్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, శివారెడ్డి ,తాసిల్దార్ మహేశ్వరి బాయ్, ఎంపీడీవో నరసింహులు, వడ్డే వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ శివయ్య, శంకరయ్య నాయుడు తిరుపాల్ నాయక్, బుల్లి వెంకట్ రమణ ,రమణారెడ్డి, లాయర్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి చూపుతో జీవితానికే వెలుగు

- ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పేదలకు కంటి చూపును ప్రసాదించడం వారి జీవితానికే వెలుగుని నింపడం అవుతుందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం సంబేపల్లె మండలంలోని మోటకట్ల గ్రామం వంగిమల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలవుల సుబ్బారెడ్డి, వాసుదేవమ్మ దంపతుల స్మారకార్థం సర్పంచ్ రాధిక, అమర్నాథరెడ్డి అధ్యక్షతన తిరుపతి ఎస్వీ అరవింద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య కంటి శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్వీ అరవింద్ కంటి ఆసుపత్రి ద్వారా ఎందరో అభాగ్యులకు కంటిచూపునివ్వడం ఆనంద దాయకమన్నారు. మోటకట్ల శివ సాయి ఆలయం ట్రస్టు తరుపున రెండవసారి మోటకట్లలో కంటి వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. మారుమూల గ్రామాల్లో ఉచిత క్యాంపు నిర్వహించి పేదలకు కంటిచూపు ఇవ్వడం గొప్ప సేవా కార్యక్రమమని తెలియజేశారు. దాతలు ముందుకు వచ్చి కార్పొరేట్ కంటి వైద్యాన్ని ఉచితంగా పేదలకు అందించి వారికి సేవ చేయడం మహాభాగ్యమని కొనియాడారు. వైద్య నిపుణులు డా మహేష్,డా నందిని, గాయత్రి ల ఆధ్వర్యంలో 20 మంది కంటి వైద్య సిబ్బంది 180 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు .అందులో కంటి సమస్యలు ఉన్న 39 మందిని గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం వెంటనే బస్సులో ఉచితంగా తిరుపతి అరవింద ఆసుపత్రికి తరలించారు. సోమవారం వీరికి ఆపరేషన్లు చేసి తిరిగి వారి స్వగ్రామాలకు పంపడం జరుగుతుందని క్యాంపు మేనేజర్ జీవన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ సాయి దేవాలయం ట్రస్ట్ సభ్యులు, విశ్రాంత అడిషనల్ ఎస్పీ వెంకట నాథ్ రెడ్డి ,శ్రీ సిటీ జనరల్ మేనేజర్ రామచంద్రారెడ్డి ,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మండల వైఎస్ఆర్ సిపి నాయకులు గొర్ల రమేష్ రెడ్డి, కాకులపల్లె రమణా రెడ్డి, నియోజక వర్గ బిసి సెల్ కార్యదర్శి నాగరాజు యాదవ్, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి,జె సి ఎస్ మండల కన్వీనర్ వడ్డే వెంకట రమణా రెడ్డి, ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ మధు, తదితరులు పాల్గొన్నారు.